
సంచలన వార్తా పత్రిక
లీడర్
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
SANCHALANA VAARTHA PATRIKA LEADER
బుధవారం • 28 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 212 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

హోదా కోసం విద్యార్థుల పోరు



ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ ఏయూలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ విద్యార్థి విభాగం. - వార్త 3వ పేజీలో





శ్రీదేవిది హత్యే?

మృతదేహాన్ని అప్పగించేందుకు అంగీకరించిన దుబాయ్ ప్రాసిక్యూషన్

సాయంత్రానికి మృతదేహం తరలింపు

ప్రత్యేక ప్రతినిధి

ప్రముఖ నటి శ్రీదేవి ఆకస్మిక మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీదేవి మృతి కేసు నిమిషానికో మలుపు తిరుగుతోంది. దుబాయి పోలీసుల అదుపులో బోనీ కపూర్. ఇలా వరుసగా వస్తున్న వార్తలతో శ్రీదేవి మరణం హత్యగా తెలుస్తోంది. తాజాగా ఆమె మృతిపై భాజపా నేత సుబ్రహ్మణ్యస్వామి శ్రీదేవిని హత్య చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. దుబాయ్‌లోని జుమీరా ఎమిరేట్స్ టవర్స్ హోటల్‌లో శనివారం రాత్రి తుదిశ్వాస విడిచిన శ్రీదేవి భౌతికకాయం ఇంకా భారత్‌కు చేరని సంగతి తెలిసిందే. శ్రీదేవి మృతి వెనుక కారణాలను వెలికి తీస్తున్న పోలీసులు, దర్యాప్తు కొలిక్కి రాకుండా భౌతిక కాయాన్ని భారత్‌కు పంపే అవకాశం లేనట్టు తెలుస్తోంది. బీజేపీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది కూడా అయిన సుబ్రహ్మణ్యస్వామి శ్రీదేవిని హత్య చేశారని, శ్రీదేవికి మద్యం సేవించే అలవాటు లేదంటూ.. దుబాయ్ ఫోరెన్సిక్ రిపోర్టులో వెల్లడైన అంశాలపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. డాక్టర్లు అకస్మాత్తుగా మీడియా ముందుకు వచ్చి మిగతా 7లో ▶

'నారాయణ' విద్యార్థులకు
తప్పని తిప్పలు

పరీక్షా కేంద్రాలు కనపడక ఆందోళన

పట్టించుకోని యాజమాన్యం

నిర్వాహకుల వైఖరిపై తల్లిదండ్రుల అసహనం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నారాయణ విద్యాసంస్థల తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. విద్యను వ్యాపారంగా మార్చి కోట్ల రూపాయలు పోగేసు కుంటున్న నారాయణ సంస్థకు విద్యార్థుల మిగతా 7లో ▶



ఆశీలుమెట్ట దగ్గర నారాయణ కాలేజీ

సహారా కుంభకోణం.. బ్యాంక్ ఆఫ్ బరోడా పాత్ర

గుప్తా బ్రదర్స్ లావాదేవీలకు అడ్డుగోలు అనుమతులు

ఉద్యోగుల హెచ్చరికల్ని పెడచెవిన పెట్టిన అధికారులు

అధ్యక్షుడినీ తాకిన కుంభకోణ ప్రకంపనాలు

జోహెన్నెస్‌బర్గ్ శాఖ మూసివేత

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda
India's International Bank
SAHARA
INDIA PARIWAR

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జోహెన్నెస్‌బర్గ్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా శాకా కార్యాలయంలో కింది స్థాయి అధికారుల విజ్ఞప్తులను ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం పలు అక్రమాలకు తావిచ్చిందని తెలుస్తోంది. సహారా గ్రూప్‌నకు చెందిన గుప్తా బ్రదర్స్‌కు సంబంధించిన లావాదేవీల్లో అక్రమాలను గుర్తించిన ఉద్యోగులు ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. అయితే వారు మాత్రం వాటిని పెడచెవిన పెట్టారు. పర్యావసానం సౌత్ ఆఫ్రికా అధ్యక్షుడు జాకబ్ జుమా రాజీనామా చేసే పరిస్థితులకు దారితీసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది నుంచి వచ్చిన హెచ్చరికల్ని మేనేజర్లు సీరియస్‌గా మిగతా 2లో ▶

మరో రూ.1300 కోట్ల స్కాం

నీరవ్ మోదీ చేసిన అనధికారిక లావాదేవీలను గుర్తించిన పీఎన్‌బీ

రూ.12,622 కోట్లకు చేరిన నీరవ్ కుంభకోణం

వెల్లడించిన ముంబై స్టాక్ ఎక్స్‌చేంజ్

న్యూస్‌లీడర్ / విశాఖపట్నం

పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)లో మరో కుంభకోణం జరిగినట్టు బ్యాంకు వెల్లడించింది. ఇప్పటికే రూ.11,400 కోట్లకు నీరవ్ మోదీ సదరు బ్యాంకును ముంచేసినట్టు తేలగా, ఆయన మరో రూ.1,322 కోట్ల మేర మోసం చేసినట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. నీరవ్ మోదీ, ఆయన అంకుల్, వ్యాపార భాగస్వామి అయిన మేహుల్ చోక్సీతో కలిసి రూ.1,322 కోట్ల మేర అనధికారిక లావాదేవీలు నిర్వహించినట్టు బ్యాంకు పేర్కొంది. ఫలితంగా ఈ కుంభకోణం మొత్తం రూ.12,622 కోట్లకు చేరు కుంది. ఈ విషయాలను మిగతా 7లో ▶



నాగాలాండ్ ఎన్నికల్లో అపశ్రుతి

పోలింగ్ బూత్ వద్ద బాంబు పేలుడు... ఒకరికి గాయాలు 2లో

పరీక్షకు వెళ్తుంటే ప్రాణం పోయింది





సబ్బవరం, న్యూస్‌లీడర్:

పాపం కుర్రోడు... పరీక్ష కోసం వెళ్తున్నాడు. పరీక్ష పాసైతే ఉద్యోగం వస్తుంది. కాని విధి పగపట్టింది. పరీక్షా కేంద్రానికి చేరుకోకుండానే చంపేసిది. మం డలంలోని చిన్నయ్యపాలెం బొర్రమ్మ గెడ్డ వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పీఈటీ పరీక్షకు హాజరయ్యేందుకు వెళుతున్న ఒక అభ్యర్థి ఘటన స్థలంలోనే ఊపిరి వదిలాడు. అతనితో పాటు మరో అభ్యర్థికి తీవ్రగాయాలయ్యాయి. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మాకవరంపాలెం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మిగతా 7లో ▶

జగమేమాయ!



సీఎంగారు చెప్పినట్లు త్వరగా ఆన్‌లైన్ చేయండి సార్.. ఇంటర్నేషనల్‌గా నా లెవెల్ పెరిగిపోద్ది..!

హిందూజాలో విద్యుత్ ఉత్పత్తిపై కోత!

నెలరోజులుగా నిలిచిన ప్లాంట్

గాజువాక, న్యూస్‌లీడర్:

హిందూజ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎపిఇపిడిసిఎల్) హిందుజా మధ్య ఒప్పందం ఖరార్ కాక పోవడంతో ఉత్పత్తి నిలిపివేసినట్టు తెలియవచ్చింది. 1040 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన హిందూజ నేషనల్ థర్మల్ పవర్ ప్లాంట్‌లోని రెండు యూనిట్‌లలో విద్యుత్ ఉత్పత్తిని నెలరోజులుగా నిలిపివేశారు. విద్యుత్ ఉత్పత్తిరంగం పెను సంక్షోభాన్ని మిగతా 2లో ▶



బంగారం కోసం వృద్ధురాలి హత్య

చిన్నవాల్తేరులో దుర్ఘటన



విశాఖ క్రైం, న్యూస్‌లీడర్:

విశాఖలోని చిన్నవాల్తేరు ఈస్ట్ పాయింట్ కాలనీలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. 75 ఏళ్ల రత్నభారతి అనే వృద్ధురాలిని హత్య చేశారు. బంగారం కోసం మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | బుధవారం 28-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Almirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM'S TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేకున్నా Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్‌టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
మా IBL బ్యాంకులో పనిచేయుటకు టెలి కాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ రిసెప్షనిస్ట్ (F) 22 సం. ల లోపు వారు అర్జెంటుగా కావలెను. మంచి జీతం ఇవ్వబడును.
77939 03320

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసి
హోటల్ ఆదిత్యా ఏసి వారిచే
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేటుకే క్యాటరింగ్ & హోస్టల్స్
ఆఫీసులకు ఫుడ్ సప్లయ్, హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

ఇంటీరియర్
మీ యొక్క ఇల్లు/ఆఫీస్ అందముగా మీకు నచ్చిన డిజైన్‌లో Wall Papers కొరకై సంప్రదించండి.
50Sft With including Making Charge 2,500/-
89781 89450
11419 22/2 - 29/2

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషినరీ లేకుండా అడ, మగవాళ్ళు పవర్‌గార్డ్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనది కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

చ. గ॥ 4,499/-రూ. లకే
విజయనగరం దగ్గరలో అలమండ వద్ద మీ సొంత ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం.
82977 62042
11359 25/2-04/3

కావలెను
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో జాబ్ చేయుటకు అనుభవం గల టెలీకాలర్స్ (F) కావలెను.
జీతం : 7000/- 10,000/- వరకు.
88867 35278
95739 74621
9599 24/2-03/3

కావలెను
భాగ్యశ్రీ రామ్ జ్యూయలర్స్ ద్వారకా నగర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, వైజాగ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను.
72869 41849
70755 40641
11357 23/2-02/3

కావలెను
మురళీనగర్ బేకరీలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ సేల్స్ బోయ్స్ కావలెను.
91773 99985
11422 22/2-02/3

రిటైర్డ్ ఉద్యోగులు కావలెను
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగంలో మరియు ప్రైవేట్ సంస్థలలో రిటైర్ అయిన స్త్రీ/పు ఉద్యోగులు కావలెను.
మీ అనుభవమునకు మా దగ్గర గౌరవం
KHAN C.E.O Dhattri Promoters & Developers Murali Naga, Birla jn., vizag
90009 28636
96401 86786
11360 25/2-4/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1500/-లతో గోవా యాత్ర
www.infitourism.com
85005 09034, 77992 19789
11065 22/2 - 09/3

PLOT FOR SALE
విశాఖపట్నంలోని పరిసర తీరమునందు పూర్తిగా పెట్టుబడికి అనుకూలమైన స్థలం, అతితక్కువ ధరకే అమ్మకమునకు కలదు.
70756 94766
73826 02960
11423 25/2-4/3

Plots for Sale
భోగాపురం NH 16కు అనుకొని భీమిలికి ఇఎస్ఎస్‌ఐ కిలోమీటర్ల దూరంలో వుడా ఎల్‌పి నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజుల్లో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11358 24/2-03/3

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11067 24/2-03/3

గార్డ్స్ కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కూర్మన్నపాలెం సీతమ్మధార, ద్వారకానగర్ హెచ్.బి కాలని, పెదగంట్యాడ శ్రీకాకుళం, ఎచ్చెర్లలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడీ సెక్యూరిటీ కావలెను.
9441283936, 8522095122
9596 21/2 - 28/2

WALK-IN-INTERVIEW
A Fast Growing Organisation, Working A.P&Telangana. Open New Branches @Dwarakanagar, Madhurawada, Nad, Gajuwaka, Pendurthi. First Time in Vizag
1. AGM'S M/F-10 Posts
2. Probhitionary Officers M/F-10 Posts
3. Front Office Executives (F) -2 Posts
Interviews On 25th on Wards
97010 24290
9598 23/2-02/3

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
- కుక్ (స్త్రీలు)
- అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)

జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖపట్నం
93934 54556
11059 16/2-3/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

Plots for Sale
భోగాపురం NH 16కు అనుకొని భీమిలికి ఇఎస్ఎస్‌ఐ కిలోమీటర్ల 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పి నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

ఉడా ప్లాట్స్ ఫర్ సేల్
విజయనగరం జిల్లా ఇఎస్ఐ ఆఫీస్ అతి దగ్గరలో ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్, తక్కువ ధరలకే అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్‌లోన్ సదుపాయం కలవు. విజయనగరం న్యూ బైపాస్ కి దగ్గరలో ప్రముఖ యూనివర్సిటీ ఆనుకుని ఉన్న లే అవుట్ లో 100 గజాలు ఇళ్ళ స్థలం కేవలం 2,80,000/- లకే (ఫిక్స్‌డ్ రేట్) స్పాట్ రిజిస్ట్రేషన్
9494518797, 8501093538
9597 23/2-02/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

కావలెను
మాధవధార ఉడా కాలనీ బియ్యం (రైస్) షాపులో కలాసీ/డోర్ డెలివరీ బోయ్స్ కావలెను
79892 62386
73968 81444
11356 23/2-02/3

ఉద్యోగ అవకాశాలు
ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో పనిచేయుటకు మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్, కొరకు స్త్రీ/పురుషులు ఉద్యోగులు, రిటైర్డ్ వ్యాపారంలో ఎక్స్‌పీరియన్స్ వీరికి 30+ కావలెను. మీ అర్హతను బట్టి జీతం.
94405 59401
11502 26/2-05/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారం ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలీ చేయబడును

97041 91234
11057 15/2-23/3


భారీ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు
భారీ పరిశ్రమలలో పనిచేయుటకు అనుభవం ఉన్న మరియు లేని వారికి కూడా జాబ్ అవకాశాలు కలవు. టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ ట్రేడ్ కోర్సులు చేసిన అన్ని శాఖల వారికి ఇంజనీరింగ్ మరియు డిప్లొమా చేసిన వారికి మేనేజింగ్ కోర్సులు కలిగిన వారికి తగు వేతనం లభించును. 10th చదివిన వారికి హెల్పర్లుగా తీసుకొనబడును. మరియు మీ సంస్థకు కావాల్సిన రీతిలో ఉద్యోగులను సమకూర్చుట మా ప్రత్యేకత
CITY JOBS & PLACEMENT
Upstair DTDC Courier, Top Floor, NAD-X Road Jn., VSP-9
Ph: 0891- 2750216
9593 21/02 - 28/02

కావలెను
గాజువాక మరియు మధురవాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ రోజుకి 12 గం॥
76589 85898
88868 64343
11066 23/2-02/3

హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఊబకాయం, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్తమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారాహిన మెజెస్టిక్, 2వ ప్లోరు, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి


BUSINESS OFFER
"Extra Income Opportunity" With One -Time Shopping
REKHA
88853 23555
89198 32092
11420 22/2 - 1/3

కావలెను
సుజాతనగర్, కంచరపాలెం, మర్రిపాలెంలో బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, కుక్స్ క్లీనింగ్ బాయ్స్ కావలెను
74167 92939
89192 15015
11501 25/2-4/3



లెక్చరర్ల శిక్షణ సంస్థ
ఐఐటి/జెఇఇ-అడ్వాన్స్, మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్కిల్ డెవలప్‌మెంట్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఫ్లోర్‌ఛార్జి) ఉచితం
94402 79283
98855 26890
11058 16/2-3/3

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ కుజిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11355 23/2-02/3



20-3-18 : శ్రీలంక 6 రోజులు టిక్కెట్టు రూ.38,500
28-3-18 : ముక్తినాథ్ 10 రోజులు టిక్కెట్టు రూ.23,500
18-5-18 : 1st Batch
01-6-18 : 2nd Batch
18-6-18 : 3rd Batch
బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృత్‌సర్, ఢిల్లీ. టిక్కెట్టు రూ. 18,500
2-5-18 : 4 జ్యోతిర్లింగాలు
సోమనాథ్, నాగేశ్వరం, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, రెండు ద్వారకలు : హంపి, ముక్తేశ్వర్, 12 రోజులు : టిక్కెట్టు రూ.14,500
మా విదేశీ యాత్రలు అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి
కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028
11068 24/2-03/3

లీడర్
చదవండి ! చదివించండి!!

హిందూజాలో విద్యుత్ ఉత్పత్తిపై కోత!

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొంటున్నట్టు ఈ సంఘటన బహిర్గతం చేస్తుంది. ఒకటి,రెండు రోజుల్లో ఢిల్లీలో ఈ అంశంపై సమావేశం నిర్వహించి ఒప్పంద ఖరారుకు చర్యలు చేపట్టే అవకాశమున్నట్టు చెబుతున్నారు. పెదగంట్యాడ మండలం టి దేవాడ పంచాయతీ పాలవలస వద్ద హిందూజ నేషనల్ పవర్‌కార్పొరేషన్ అక్టోబర్ 2014న తొలి 520మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రారంభించింది. తర్వాత ఏడాది మరో 520మెగావాట్ల ప్లాంట్‌ను ప్రారంభించింది. శతశాతం విద్యుత్ రాష్ట్ర అవసరాలకు వినియోగించుకొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం హిందుజాతో ఒప్పందం కుదుర్చుకొంది. ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్ టారిఫ్‌ను ఫిక్స్ చేయడంతో ఎపిఇపిడిసిఎల్ ద్వారా విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు అందజేస్తున్నారు. మిగులు విద్యుత్‌ను దక్షిణాదిరాష్ట్రాలకు గ్రిడ్‌ద్వారా అందజేయాల్సి ఉంది. తొలినాటి విద్యుత్ ఒప్పందంలో రాష్ట్ర అవసరాలకు పూర్తిగా విద్యుత్ వినియోగించాలని కుదుర్చుకొన్న ఒప్పందం పట్ల తెలంగాణా స్టేట్ ముఖ్యమంత్రి తీవ్రంగా వ్యతిరేకించారు. ఎపి రీఅర్గనైజేషన్ చట్టం ప్రకారం విద్యుత్ ఒప్పందంలో తమను భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో విద్యుత్‌కున్న డిమాండ్ దృష్ట్యా బోర్డ్‌ఆఫ్‌ట్రేడ్ యూనిట్ ధరను ఎక్కువుగా నిర్ణయించారు. దీని ప్రకారం విద్యుత్‌ను హిందుజా నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేశారు. అయితే ఎల్ఇడి బల్పులు వినియోగం, శీతాకాలంలో విద్యుత్ వినియోగం తగ్గుదల, పారిశ్రామిక విద్యుత్‌ను సోలార్, సొంత ప్లాంట్‌ల ద్వారా ఉత్పత్తి వెరశి రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పడిపోయింది. దీని కారణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై కోత విధిస్తూ వచ్చింది. హిందుజా నుంచి కొనుగోలు చేసే యూనిట్ ధర అధికంగా ఉందన్న భావంతో ఒప్పందాన్ని పునరాలోచించేందుకు నిర్ణయించింది. అలాగే ఎన్టీపిసి నుంచి విద్యుత్ తక్కువ ధరకు దొరికే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. కొత్తగా ఒప్పందం ఖరార్ కాకపోవడంతో విద్యుత్ ఉత్పత్తిని హిందుజాలో నిలిపివేశారు. ఒప్పందం ఖరార్ అయ్యేందుకు కొంత వ్యవధి ఉండటంతో ప్లాంట్ నిర్వాహణ పనులు చేస్తున్నారు. దీని కారణంగా నెలరోజులుగా ప్లాంట్‌లోని పలు విభాగాల్లో పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉపాధి కరవైంది. హిందుజాలో ప్రతి రోజు వేయిమందికి పైబడి కాంట్రాక్ట్ ఉద్యోగులు, రోజుకూలీలు ఉపాధి పొందుతున్నారు. అయితే నెలరోజులుగా రెండు విద్యుత్ ప్లాంట్‌లలో ఉత్పత్తిని నిలిపివేయడంతో ఉపాధి కార్మికులు వీధిన పడ్డారు. బొగ్గును మండించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న తీర ప్రాంత విద్యుత్ కేంద్రం హిందూజ. మహానంది కోల్ ఫీల్డ్స్ నుంచి బొగ్గును రైలు, రోడ్డు మార్గం ద్వారా ప్లాంట్‌కు చేరుతుంది. అయితే ప్లాంట్‌ను నిలిపి వేసే ఉద్దేశ్యంతో స్టాక్‌యార్డ్‌లోని మొత్తం బొగ్గును వినియోగించుకొన్నారు. అలాగే బొగ్గు రవాణాను సయితం నిలిపివేశారు. దీంతో రవాణరంగ కార్మికులు సయితం ఉపాధిలేక వీధినబడ్డారు.

నాగాలాండ్ ఎన్నికల్లో అపశ్రుతి
పోలింగ్ బూత్ వద్ద బాంబు పేలుడు... ఒకరికి గాయాలు

ప్రత్యేక ప్రతినిధి

మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఈ రోజు ఉదయం ఎన్నికల పోలింగ్ ప్రారంభమయింది. నాగాలాండ్ రాష్ట్రంలోని మాన్ జిల్లా, తిజిత్ ప్రాంతంలో ఉన్న పోలింగ్ స్టేషన్‌లో ఉదయం బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఓ గ్రామ కౌన్సిల్ మెంబర్‌గా గుర్తించారు. ఉదయం 5.45 గంటల ప్రాంతంలో ఓ క్రూడ్ బాంబును పోలింగ్ స్టేషన్ వద్ద అమర్చినట్లు సమాచారం. నాగాలాంగ్ రాష్ట్రంలో మొత్తం 60 అసెంబ్లీ స్థానాలున్నాయి. అయితే ఓ స్థానంలో ఎన్నిక నిలిచిపోవడంతో 59 స్థానాలకు మాత్రమే పోలింగ్ జరుగుతోంది. ఓటింగ్ ఉదయం 7 గంటలకు మొదలయింది. సాయంత్రం 4 గంటలకు ముగుస్తుంది. ఇక్కడ మొత్తం 2156 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాగాలాండ్ సీఎం టీఆర్ జెలియాంగ్ తమ పార్టీ సంపూర్ణ మెజార్టీని సాధిస్తుందనే విశ్వాసాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఇక మేఘాలయలోనూ 60 అసెంబ్లీ స్థానాలుండగా ఓ స్థానంలో ఓటింగ్ నిలిచిపోగా 59 స్థానాలకే పోలింగ్ జరుగుతోంది. షిల్లాంగ్‌లోని ఎంటీడీసీ ఆఫీస్ నార్త్ వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మేఘాలయ రాష్ట్ర గవర్నరు గంగా ప్రసాద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. త్రిపురతో పాటు ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను మార్చి 3న ప్రకటిస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్, లెఫ్ట్ ఫ్రంట్‌లతో బీజేపీ పోటీ పడుతోంది.

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS **9885847768 8121527999**
11410 14/2- 1/3

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
VIVO healthcare SKILLING INDIA TO SAVE LIVES
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11069 26/2 - 5/3

డాక్యుమెంట్ పోయినవి
పట్టిసపు హరి శంకర్
S/o సూర్య ప్రకాష్ రావు (లేటు) అను నాయొక్క దేవలప్పాడ స్థలమునకు సంబంధించిన డాక్యుమెంట్ నెం.3700/2007 దాని లింక్ డాక్యుమెంట్స్ నెంబర్లు 6182/2006 మరియు 6183/2006 తే. 21-02-2018 బుధవారం గాజువాకాగ్రామ్ వద్ద పోయినవి. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియపరిచిన ఎడల తగిన పారితోషికం ఇవ్వబడును.
99510 33034
11425 One day

TODAY CLASSFIEDS

CALL REALTOR
అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్, ఓపెన్ ప్లాట్స్, బ్యాంక్ లోన్ విత్ సేల్ వరుసలో రెసిడెన్షియల్ స్థలాలు అందుబాటులో, మీ ఫ్లాట్స్ ను ఇల్లు అమ్మడానికి, కొనడానికి మా సేవలను ఉపయోగించుకోగలరు. వివరాలకు సంప్రదించండి.
73867 67503
70326 23078
11361 25/2-4/3

కావలెను
3 లక్షల పెట్టుబడితో (2 1/2 సెంట్ల భూమి రిజిస్ట్రేషన్) 30 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం. (10 శ్రీ గంధం, 8 ఎర్ర చందనం మొక్కలతో), 10 నుండి 12 సం॥
KHAN SHAIK, CEO - DHATTI PROMOTERS & DEVELOPERS MURALINAGAR JN.VSP-7
9000928636,964008780
11363 27/2 - 06/3

సహారా కుంభకోణం.. బ్యాంక్ ఆఫ్ బరోడా పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోకపోవడంతో అవి దక్షిణాఫ్రికా ఆర్థిక ఇంటెలిజెన్స్ విభాగానికి చేరకుండా ఉండిపోయాయని దర్యాప్తు సంస్థ ద్వారా వెలుగుచూసింది. గుప్తా బ్రదర్స్‌కు సంబంధించిన లావాదేవీలను బ్యాంకు యథేచ్ఛగా అనుమతించింది. దీంతో వారు తమ ఇష్టారాజ్యంగా లావాదేవీలను నిర్వహించారని, సంస్థకు సంబంధించిన అక్రమ వ్యవహారాల ప్రకంపనలు అక్కడి రాజకీయాలను, నాయకులను సైతం తాకేలా చేశాయి. ఇందులో భాగంగానే గుప్తా బ్రదర్స్ వ్యవహారాలు అధ్యక్షుడు జుమా ను కూడా ప్రభావితం చేశాయని తెలిసింది. 2012 సంవత్సరం నుంచి సహారా గ్రూప్ ఖాతాల్లో సుమారు 17 వేల లావాదేవీలు అడ్డగోలుగా జరిగాయని వెల్లడయ్యింది. ఇంకో ఆసక్తికర విషయం ఏమిటంటే 2016 లో ఇతర బ్యాంకులు గుప్తా బ్రదర్స్ వ్యాపార లావాదేవీలను నిలుపుచేసిన తరువాత కూడా బ్యాంక్ ఆఫ్ బరోడా వీరితో తన లావాదేవీలు కొనసాగించడం విశేషం. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న పలు సంస్థల నుంచి గుప్తా బ్రదర్స్ ఖాతాలకు పెద్ద మొత్తంలో డబ్బు జమ అవుతూ ఉండేది. బిల్లుల వివాదాలు పూర్తి కాకముందే చెల్లింపులు జరుగుతూ ఉండేవి. అదేవిధంగా గుప్తా బ్రదర్స్ ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు డొల్ల కంపెనీలకు వెళుతూ ఉండేది. ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అధ్యక్షుడు జుమా నాలుగో భార్య బోంగీ న్గెమా జుమా కు గుప్తా బ్రదర్స్ ఒక ఇంటిని బహుమతిగా ఇచ్చారు. అంతే కాకుండా ఏకంగా 12,300 డాలర్ల జీతానికి పనిచేసే ఉద్యోగిగా ఆమె పేరు గుప్తా బ్రదర్స్ సంస్థ రికార్డుల్లో ఉంది. దక్షిణాఫ్రికా మొత్తం మీద ప్రయివేటు సెక్టార్‌లో అత్యధిక వేతనం తీసుకునే ఉద్యోగిగా ఆమె పేరు నిలిచింది. బ్యాంక్ ఆఫ్ బరోడా కుంభకోణానికి సంబంధించిన విచారణ సందర్భంగా దక్షిణాఫ్రికా దర్యాప్తు సంస్థ కోర్టుకు తమ వాదనలను వినిపిస్తూ, గుప్తా బ్రదర్స్ వారి బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాలకు వచ్చి చేరిన డబ్బులో ఎక్కువభాగం చట్టవిరుద్ధంగా వచ్చినదేనని తెలిపింది. దీంతో ఇద్దరు సీనియర్ అధికారులపై చర్యలు తీసుకునేందుకు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ అంగీకరించింది. వీరిలో బ్యాంక్ ఆఫ్ బరోడా దక్షిణాఫ్రికా వ్యవహారాలు నిర్వహించే మాజీ సిఈవో కూడా ఉన్నారు. అయితే వీరిపై క్రిమినల్ చర్యలకు మాత్రం ఇంతవరకు ఆదేశించలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా బ్యాంక్ ఆఫ్ బరోడా తమ దక్షిణాఫ్రికా శాఖ కార్యాలయాన్ని మూసివేస్తున్నట్టు ప్రకటించింది.

మహారాజ శ్రీ యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.25/2016 O.S.70/14
DHR : పరవాడ సత్యనారాయణ
JDR : కొప్పిశెట్టి జయ కుమారి
వేలము ప్రకటన
పై నెంబరు పిటిషన్‌లో JDR కు చెందిన క్రింది షెడ్యూలు ఆస్తిపై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారి ఎదుట క్రింది షెడ్యూలు ఆస్తిని తేది. 16-03- 2018 ఉదయం 10.30 ని॥ లగాయితు సాయంత్రం 5.00 గం॥లు లోగా బహిరంగంగా వేలము షరతులకు లోబడి వేలం కాబడును. కావున వేలంలో పాల్గొనదలచిన వారు పై తేదిన పై కోర్టువారు ఎదుట హాజరై వేలంలో పాల్గొన వచ్చునని యిందు మూలంగా తెలియపరచడమైనది.
షెడ్యూలు :
విశాఖపట్నం జిల్లా నక్కపల్లి సబ్ - రిజిస్ట్రార్ పాయకరావు పేట మండలము పేదరామ భద్రపురం గ్రామము పల్లం భూమికి హద్దులు. సర్వే నెం. 237/4, విస్తీర్ణం 0.75 కి హద్దులు :
తూర్పు : చొడిశెట్టి తాతమ్మగారి భూమి
దక్షిణం : కరిగట్ల సూరిబాబు గారి భూమి
పడమర : రంగాల గోవిందు గారి భూమి
ఉత్తరం : పంట కాలువ
DHR విలువ : 2,50,000/-
అమ్మిన విలువ : 7,50,000/-
కీర్తి కొండలరావు
DHR అడ్వకేటు

మహారాజ శ్రీ యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.23/16 O.S.68/14
DHR : పరవాడ సత్యనారాయణ
JDR : కొప్పిశెట్టి వెంకట రమణ
వేలము ప్రకటన
పై నెంబరు పిటిషన్‌లో JDR కు చెందిన క్రింది షెడ్యూలు ఆస్తిపై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారి చె క్రింది షెడ్యూలు ఆస్తిని తేది. 19-03-2018 ఉదయం 10.30 ని॥ లగాయితు సాయంత్రం 5.00 గం॥లు లోగా బహిరంగంగా వేలము షరతులకు లోబడి వేలం కాబడును. కావున వేలంలో పాల్గొనదలచిన వారు పై తేదిన పై కోర్టువారు ఎదుట హాజరై వేలంలో పాల్గొన వచ్చునని యిందు మూలంగా తెలియపరచడమైనది.
షెడ్యూలు :
విశాఖపట్నం జిల్లా నక్కపల్లి సబ్ - రిజిస్ట్రార్ పాయకరావు పేట మండలము పేదరామ భద్రపురం గ్రామము సర్వే నెం. 236/3, విస్తీర్ణం 1.21 సెంట్లు పల్లం భూమికిహద్దులు :
తూర్పు : సింగం శెట్టి అమ్మాజీ వగైరాలు భూమి
దక్షిణం : సింగం శెట్టి అమ్మాజీ వగైరాలు భూమి
పడమర : సింగం శెట్టి భాస్కరరావు భూమి
ఉత్తరం : పంట కాలువ
DHR విలువ : 4,00,000/-
అమ్మిన విలువ : 12,20,000/-
కీర్తి కొండలరావు
DHR అడ్వకేటు

పార్లర్ స్టాఫ్ కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
- క్యాషియర్ • స్టాల్ బోయ్స్
- వంట మాస్టర్ • క్లీనర్స్

94405 55623
11070 27/2 - 06/3

కావలెను
పెదవాల్తేరు జంక్షన్ నందు ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్స్ కావలెను.
72077 20727
11362 27/2 - 06/3

కావలెను
వెంకోజీ పాలెం, శీలానగర్, ఆటోనగర్, గాజువాక, శ్రీ నగర్ యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
అర్హత : టెన్త్ (పాస్/ఫెయిల్)
హేమ శ్రీ దుర్గా సెక్యూరిటీ
96039 96036
81427 08899
0891 - 2768898
11503 27/2 - 06/3

DOCUMENT MISSING
I, UPPALAPATI UDAYA KUMARI, W/o U.A.S.S.A. SANYASI RAJU Age 53yrs residing at 27-3-1/14,F-6, Ganesh Towers Sri Nagar, Gajuwaka, VSP. do hereby solemnly affirm and declare that my Regd. Document No.6554/2006, Dt.17-11-2006 Regd. in Gopalapatnam S.R.O. was lost on 15-02-2018 Near Gopalapatnam RegisterOffice. If found Please inform to
99897 22807
11424 Oneday

పేరు మార్చడమైనది
కొండేటి బృంధారాణి అను నేను (పాత పేరు) D/o గురువులు డోర్ నెం. 26-31-10, రామకృష్ణ వీధి, సీ హార్స్ జంక్షన్, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం. నా పేరును ఇప్పటి నుంచి తులసీ సింగ్ గా మార్చడమైనది.
తులసీ సింగ్ (కొత్త పేరు)
W/o రవీంద్ర సింగ్
11504 One day

ముగిసిన పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ

ఏయూ,న్యూస్‌లీడర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కొన్ని నెలలుగా వాయిదా పడుతున్న పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ నేటితో ముగిసింది. వర్సిటీ ఫుల్ టైమ్ మరియు పార్ట్ టైమ్ పీహెచ్‌డీ లకు గాను 2017 ఆర్ సెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.అయితే కొన్ని అవాంతరాలు ఎదురవ్వడంతో చాలా కాలం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్లు తుది ఫలితాలను విడుదల చేశారు. వెబ్ ఆప్షన్ ప్రక్రియను మార్చి 5 నుండి 9 మార్చి వరకు కొన సాగనున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సంచాలకులు ఆచార్య రాజేంద్రప్రసాద్ అన్నారు. మార్చి 19తేదీన సీటు ఎలాట్మెంటు ప్రక్రియ ఉంటుదన్నారు. 26 మార్చి నుండి 2 ఏప్రిల్ వరకు సర్టిఫికేట్ల పరిసీలన జరుగుతుందన్నారు

ప్రత్యేక హోదాపైనే కాంగ్రెస్ తొలి సంతకం

ఎన్నికల హామీలు నెరవేర్చని బీజేపీ , టీడీపీలు

పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణం రాజు శ్రీనివాస్



అత్మ గౌరవ దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఎన్నికల హామీలు తుంగలో తొక్కిన బీజేపీ ప్రత్యేక హోదా ఇవ్వలేని పక్షంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తక్షణమే మొదటి సంతకం అంధ్రప్రదేశ్‌కు పత్యేక హోదా కల్పించడం పైనే చేస్తుందని కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణం రాజు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆదేశాలు మేరకు, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జీవిఎంసీ గాంధీ పార్కు దరి అంధ్రుల ఆత్మగౌరవ దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ, టీడీపీలు ప్రభుత్వాలు నాలుగేళ్ళు ప్రజలను మభ్యపెట్టారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు నరేంద్ర మోదీ ప్రత్యేక హోదా ఇస్తాం, ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం, ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తాం, హైకోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఎందుకు తెలుగు ప్రజలపై కక్ష కట్టారో అర్థంకావడం లేదన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఈ వ్యతిరేక విధానాలు, ఆంధ్రప్రజలకు మోసం చేస్తున్న సంఘటనలపై అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నార. కోటి సంతకాల సేకరణ, సత్యాగ్రహాలు, పోలిసు స్టేషన్‌లో ఫిర్యాదులు తదితర నిరసనలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2019లో అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదాపై తొలి సంతకం చేస్తామని గుంటూరు సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ ప్రకటించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బెహరా బాస్కరరావు, మహిళా అధ్యక్షురాలు పెదాడ రమణికుమారి, గుంటూరు భారతి, ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, నాయకులు రవి, గుత్తుల శ్రీనివాస్, ఐసీసీ పరిశోధన ప్రతినిధి డాక్టర్ విజయచంద్ర, బోదదాసి సుధాకర్, యర్రంశెట్టి శ్రీనివాస్, ఎస్.ఎస్.మూర్తి, గంట్యాడ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళా భాగసామ్యమంటే..
ప్రతినిధులను అలరించడమేనా

- పెట్టుబడుల సదస్సుల్లో మహిళలను కించపరచడాన్ని వ్యతిరేకిస్తున్నాం
- రాంగోపాల్ వర్మను తక్షణమే అరెస్టు చేయాలి
- మహిళా సంఘాల ఐక్య వేదిక నేతలు



విలేకరుల సమావేశంలో మట్లాడుతున్న మాధవి

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: స్వదేశీ, విదేశీ ప్రతినిధులను అలరించడానికి మహిళలను అంగటివస్తువులుగా ఎరవేసీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న ప్రభుత్వ వైఖరిని మహిళా సంఘాల ఐక్య వేదిక నేతలు తీవ్రంగా ఖండించారు. పెట్టుబడుల్లో శక్తివంతమైన సాధికారిత గల సమభాగస్వాములు కండి అని పిలుపునిస్తూ మహి ళలతో దండలు వేసేందుకు, మందు తాగేందుకు, విందులు, చిందులతో విదేశీ ప్రతినిధుల్ని అలరించేందుకు చీర్‌గాల్స్‌గా కాల్ గాల్స్‌గా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను దిగజార్చగడం బాధకరమన్నారు. తాగుబోతులను రంజింపజేయడమేనా మహిళలను భాగస్వామ్యం చేయడమంటే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినామారంగంలో ఒక ప్రక్క రాంగోపాల్ వర్మ స్త్రీలను అగౌరవపరస్తూ పోర్న్ చిత్రాలను తెరకెక్కిస్తూ ప్రభంజనం చేస్తే చంద్రబాబు ఇక్కడ పెట్టుబడులను ఆకర్షించేందుకు మహిళలను ఎరగాచూపించి వ్యాపరం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన పెట్టుబడుల సదస్సులకు ఎంతమొత్తం వచ్చాయి, ఎన్ని పరిశ్రమలు వచ్చాయో, ఎంతమందికి జాబులు కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాంగోపాల్ వర్మను అరెస్టు చేయాలని పోరాటం చేయగా కేసులు పెట్టారే తప్ప.. కనీసం స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ కూడా చేయలేదని అన్నారు. తక్షణమే రాంగోపాల్ వర్మను అరెస్టు చేయాలని, అలాగే మీడియా నియంత్రణకు కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు వెంకటలక్ష్మి, అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం(ఐద్వా) నగర కార్యదర్శి ఎఎస్. మాధవి, కార్యదర్శి మణి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు ఎ. విమల, బి. పరమేశ్వరి, చైతన్య మహిళా సంఘం డి. లలితా తదితరులు పాల్గొన్నారు.

సాధించే వరకు పోరాడుతాం

రిలే నిరహార దీక్షకు కాంగ్రెస్ మద్దతు

విద్యుత్ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న కుమార్

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం జీవిఎంసీ గాంధీ పార్కులో 8వ రోజు జరిగిన విద్యుత్ కాంట్రాక్ట్ కాంట్రాక్ట్ కార్మికుల రిలేనిరహార దీక్షకు మద్దతు తెలియజేశారు. న్యాయమైన డిమాండ్లను తీర్చవలిసిన భాద్యత ప్రభుత్వంపై వుందన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ లేకపోతే ఒక నిముషం కూడా ఏ పని జరగదని, ప్రాణాలకు తెగించి కూడా పనిచేయాల్సిన విద్యుత్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, విద్యుత్ యాజమాన్యానికి మెమోరాండం అందజేస్తామని, భవిష్యత్తుల్లో మీరు చేపట్టే కార్యక్రమాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ద్రోణంరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ మూడు నెలలు ముందే ప్రభుత్వాని సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని చెప్పినా కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సాధించేవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. మగళవారం విద్యుత్ శాఖ మంత్రి కిమిడికళా వెంకట్రావ్, ఎమ్మెల్యేలు వెలగపూడిరామకృష్ణ బాబు, వాసుపల్లి గణేష్ కుమార్‌కు వినతిపత్రాలు అందజేశామన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు సం తోష్ కుమార్, పరుశురాం,ప్రవీణ్ కుమార్, ఎస్. చంద్రశేఖర్, పి. మురళీ, ఎ. శ్రీనివాసరావు, ఛైర్మన్ ఎస్‌ఎస్. మూర్తి, ఇన్‌చార్జి డి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జూట్‌మిల్లు కార్మికులకు బకాయిలు ఇప్పిస్తాం

మంత్రి గంటా హామీ

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: చిట్టివలస జూట్ మిల్లు కార్మికులకు యాజమాన్యంబకాయి పడ్డ వేతనాలను ఇప్పించేందుకు తనవంతు కృషిచేస్తానని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సర్క్యూట్‌హౌస్ లో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, కార్మికశాఖ జాయింట్ కమిషనర్ వరహాలరెడ్డి జూట్‌మిల్లు యాజమాన్యం, స్థానిక పెద్దలతో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ జూట్ మిల్లులో పనిచేసిన సుమారు నాలుగువేల మంది కార్మికులకు రూ.139 కోట్లు యాజమాన్యం బకాయి పడిందన్నారు. పూర్తి స్థాయిలో ఇరువర్గాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్మికశాఖ జాయింట్ కమీషనర్ వరహాలరెడ్డి సమస్యను వివరిస్తూ 2009 సంవత్సరంలో జూట్‌మిల్ ను ఇల్లీగల్ లాకౌట్ చేశారన్నారు.

కార్మికులంతా చట్టబద్ధతకోసం కోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం కల్పించుకుని తక్షణమే మిల్లు తెరవమని ఆదేశాలు జారీచేసినప్పటికీ యాజమాన్యం స్పందించలేదన్నారు. 2009లోనే యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా హైకోర్టు నుంచి స్టేఆర్డర్ తెచ్చినప్పటికీ మరల కోర్టు పున:పరిశీలన చేసి స్టే ఎత్తివేయడం జరిగిం దన్నారు. జీతాలకోసం పేమెంట్‌ఆఫ్‌వేజెస్ ప్రకారం కోర్టులో కేసులువేయగా రూ.33కోట్లు, రూ.106కోట్లు కార్మికులకు చెల్లించాలని రెండువిడతలుగా తీర్పు ఇచ్చినప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడంలేదన్నారు. రికవరీ పిటీషన్ భీమిలి కోర్టులో పెండంగ్‌లో వుందని తెలిపారు.

5న ప్రత్యేక హోదాపై ఛలో ఢిల్లీ



ర్యాలీ చేస్తున్న వైఎస్‌ఆర్ ఎస్‌యూ విద్యార్థులు

ఏయూ,న్యూస్‌లీడర్ వైఎస్ జగన్ మార్చి 5వ తేదీ నుంచి ప్రత్యేక హోదా సాధనే లక్ష్యంగా ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయ వం తం కావాలని వైఎస్‌ఆర్ విద్యార్థి నాయకులు బి.కాంతారావు అన్నా రు. ఛలో ఢిల్లి -ప్రత్యేక హోదా కార్యక్రమానికి విద్యార్థులు భారి ఎత్తున ధర్నాలో పాల్గోనాలని సూచించారు.నేడు వై.యస్.ఆర్ విద్యార్థి విభాగం అంధ్రయూని వర్సిటీ వై.యస్.ఆర్ విగ్రహం నుండి సిరి పురం జంక్షన్ ప్రధాన రహదారిపై నేడు భారి ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ విద్యార్థి నాయకులు బి.కాంతారావు మాట్లా డుతూ ప్రత్యేక హెూదా సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేయాల న్నారు. హెూదాతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని, దీంతో నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. భారతాయ జనతా పార్టి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ కేంద్రం అమలు చేయాలని లేని పక్షంలో విద్యార్థులు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి.మోహన్ బాబు,సురేశ్ కుమార్,రాజ్ కమల్,సతీ ష్, కళ్యాణ్,సవర్ణ గౌరిశంకర్ తదితులు పాల్గొన్నారు.

17న జర్నలిస్టుల ఉగాది సంబరాలు

వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు



సంబరాల కోసం వివరిస్తు గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 17న తెలుగు సం వత్సరాది ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి. నారాయణ్ తెలిపారు. మంగళవారం సీతమ్మధార నార్ల వెంకటేశ్వ ర భవన్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ వైశాఖి జల ఉద్యాన వనంలో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారం భమవుతాయని, అనంతరం కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం నిర్వ హించడం జరుగుతుందన్నారు. తదు పరి హాజరైన వారందరికీ కూడా ఉచి తంగా పంచాంగాలు పంపిణీ చేస్తామన్నారు. లక్కీడిప్‌తో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం విందు భోజనం కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఏటా సాంప్ర దాయ బద్ధంగా ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఈ ఉగాది వేడుకలను ఈ ఏడా ది కూడా జయప్రదం చేయాలని వీరు కోరారు. నిరంతరం పని ఒత్తిడితో వుండే జర్నలిస్టులు, వారి కు టుంబ సభ్యులతో కలిసి ఈ ఉగాది వేడుకలకు హాజరు కావాలని శ్రీనుబాబు పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ. బ్రాడ్ కాస్టింగ్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి ఎ. సాంబశివరావు, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, ఉపాధ్యక్షులు ఎం.ఎస్. పాత్రుడు, బంటయ్య ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

మార్చి 4న ఆర్కేబీచ్‌లో జనఘోష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాంధ్ర జనఘోష గట్టిగా వినిపిం చడానికి మార్చి 4న ఆర్కేబీచ్‌లో జనఘోష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం 6గంట నుంచి 8గంట వరకు బీచ్‌లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం, ప్రతిజ్ఞ చేపడతామని తెలిపారు



పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి గంటా, కలెక్టర్

క్రీడలతోనే ఆరోగ్యం : మంత్రి గంటా

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ప్రతిభ, ప్రావీణ్యాలతో పాటు ఆరోగ్యం వం తంగా వుండటానికి క్రీడలు ఎంత గానో తోడ్పడ తాయని స్థానిక మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఇస్టా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి టెన్నిస్ చంపియన్ షిప్ పోటీలను ప్రారంభిం చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆ యన మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడలకు విశాఖ వేదిక కావడం గర్వించ దగ్గ విషయమని, పోటీలు ఏర్పాటు చేసిన విశాఖ ఇస్టా నిర్వాహకుల్ని అభినందించారు. టెన్నిస్ క్రీడకి రాష్ట్రఅధ్యక్షుడిగా తనను నియమించినప్పటికీ ఇప్పటి వరకూ ఈక్రీడపై ప్రత్యేకశ్రద్ధ చూపించలేదన్నారు. రాబోయేరోజుల్లో టెన్నిస్‌కి కావల్సిన అన్ని అవసరాలను ప్రభుత్వం తరుపున తీర్చడానికి తనవంతు కృషిచేస్తానన్నారు. పాఠశాల విద్యార్థులకు క్రీడల్లో టెన్నిస్‌ని కూడా పూర్తి స్థాయిక్రీడగా మారుస్తామన్నారు. ఫిజికల్ లిటరసీ, స్పోర్ట్సు పాలసీ, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మార్కుల్లో వెయిటేజీ తదితర అంశాలు ఇప్పటికే ఆచరణలో పెట్టామన్నారు. విశాఖ ఇస్టా కార్యదర్శి ఎస్ కృష్ణంరాజు పోటీల వివరాలు తెలుపుతూ ఈనెల 27వతేదీనుంచి అయిదురోజుల పాటు ఈపోటీలు వాల్తేరుక్లబ్, సెంచేరియన్‌క్లబ్, ఆఫీసర్స్ క్లబ్ లలో వున్నటెన్నిస్ కోర్టులలో జరుగుతాయన్నారు. దేశవ్యాప్తం గా 29 రాష్ట్రాల నుంచి 240మంది క్రీడాకారులు పోటీలలో సింగల్స్, డబుల్స్ విభాగాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీలలో వివిద విభాగాల్లో పాల్గొని గెలుపొందిన 32 మంది విజేతలకు నగదు బహుమ తు లు, మెమోంటోలు, ట్రోఫీలు అందజేస్తామన్నారు. 2006సంవత్సరంలో తొలిసారిగా ఇస్టా ఆధ్వర్యంలో విశా ఖలో తొలిసారిగా పోటీలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, రిటైర్డ్ ఐఏస్ అధికారి జి.వెంకటరామిరెడ్డి, ఇస్టా జాతీయ కార్య దర్శి దూస రామారావు, రఘురామరాజు, రాంబాబు, బుద్ధ రాజు, ఆర్కే భాస్కర్, డిఎస్‌ఎస్ రాజు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రాష్ట్రవ్యాప్తంగా బుదవారం నుంచి జరుగుతున్న ఇంటర్ పరిక్షలకు సర్వంసిద్ధం చేశామని విద్యాశాఖా మంత్రి గంటా. శ్రీనివాసరావు తెలిపారు. జనరల్, ఒకేషనల్, ఇంటర్ మొదటి ద్వితీయ అందరూకలిసి 10లక్షల26వేల899 మంది విద్యార్థులు 1471 సెంటర్లలో పరిక్షలు రాయనున్నట్లు తెలిపారు. వీటిలో 1423 రెగ్యులర్ సెంటర్లుకాగా 48 సెల్ఫ్ సెంటర్లన్నారు. వీటిలో 116 సెంటర్లను సమస్యాత్మక కేం ద్రాలుగా గుర్తించామన్నారు. మాస్ కాపీయింగ్, అసాంఘీక సంఘట నలు జరగకుండా సీసీ కెమేరాలు ఏర్పాటు, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.పరీక్షకు హాజర య్యే విద్యార్థులంతా బల్లలపై మాత్రమే కూర్చుని రాయాలని ,కింద కూర్చుని రాయడానికి వీల్లేదని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని ఆప్ర కారంగానే తగు చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేం ద్రం తెలుసుకోవడానికి వీలుగా యాప్ క్రియేట్ చేశామ ఏసమస్య వచ్చినా 086629 7413 సంప్రదించ వచ్చని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.

28న యూనివర్శిటీల బంద్



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఏపీకి ప్రత్యేక హోదా, విభజన చట్టంలో అంశాలు, విద్య, ఉపాధి, వైద్య హామీల సాధనకై ఈ నెల 28న యూనివర్శిటీల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు వివిధ విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో ఏయూ ప్రధాన ద్వారం దరి మంగళవారం నిరసన తెలియజేశారు. అనంతరం బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయించాలని, సెంట్రల్, ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, గిరిజన, మైనింగ్ విశ్వవిద్యాలయాలు నెలకొల్పాలన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, ఆంధ్రాకు రైల్వేజోన్, రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయింపు, ఉపాధి అవకాశాలుపై నూతన పరిశ్రమలు ఏర్పాటు తదితర డిమాండ్లపై విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ, పిడీఎస్‌యు, డివైఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఎఐఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

2న ఎంజీఎం పార్కులో హోలీ సంబరాలు



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: యునిక్, ఫినిక్స్ ఈవెంట్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీన హోలీ సంబరాలు జరగనున్నాయని నిర్వాహకులు షరీఫ్‌ఖాన్, కె. లక్ష్మణ్‌లు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో సాగరతీరాన వున్న ఎంజీఎం సెల్ఫీ వరల్డ్ పార్కులో ఈ వేడుకలు జరుగుతాయన్నారు. రెయిన్ డిస్కో బాలీవుడ్, డీజే, అద్భుతమైన డాన్స్‌ల తో ఈ హోలీ వేడుకలు చేపట్టినట్లు చెప్పారు. పిల్లల కోసం ప్రత్యేకంగా కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బాడీ పార్కు జిమ్, సురక్ష ఆసుపత్రిల అధినేత బొడ్డేపల్లి రఘు, ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్, మిస్ విశాఖ మోడళ్ళు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 97085 09996, 92479 72347 సంప్రదించాలని కోరారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు.త్రయోదశి ప.11:48 వరకు
ఆశ్లేష రా. 1:35 వరకు
వర్జ్యం మ. 3:22 నుండి 4:51 వరకు
దు.ము: ప.11-44 నుండి 12-35 వరకు
రా.కా: మ .12-07 నుండి1-40 వరకు

విశాఖపట్నం | బుధవారం 28-2-2018

అనుమానాస్పదం

అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న నటి శ్రీదేవి హఠాన్మరణం కేవలం సినీ ప్రేక్షకులకే కాక యావత్ దేశం, ఆ మాటకొస్తే ప్రపంచానికి దిగ్భ్రాంతికరం. సమీప బంధువుల వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు దుబారు వెళ్లిన శ్రీదేవి శనివారం పొద్దుపోయాక తాను బస చేసిన హోటల్‌లోని స్నానపుగదిలో విగతజీవి అయ్యారన్న వార్త ఆమెతో కలిసి చిత్ర పరిశ్రమలో పనిచేసిన వారినే కాక దక్షిణాది ఉత్తరాది అనే భేదం లేకుండా కళలు, సాంస్కృతిక రంగాలతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ విషాదంలో ముంచింది. తమిళం, తెలుగు, హిందీ, కన్నడం, మలయాళం, హిందీ ఐదు భాషల్లో ఐదు దశాబ్దాలపాటు వెండితెరను ఏలిన శ్రీదేవి చరిత్రకు చిరునామా. సినీ వినీలాకాశంలో చెరగని సంతకం. అందం, ఆహార్యం, అభినయం కలబోతగా సినీ విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు పొందడం ఒక్క శ్రీదేవికే సాధ్యమైంది. తమిళనాడులోని శివకాశీలో 1963లో పుట్టిన శ్రీదేవి నాలుగేండ్ల ప్రాయంలోనే అరంగేట్రం చేసి ఇక వెనక్కి చూడకుండా యాభై ఏండ్లపాటు సినీరంగంలో అగ్రపథాన్ని అధిరోహించడం అసాధారణం. మామూలుగా సినీ పరిశ్రమలో పురుషాధిక్యం రాజ్యమేలుతుంది. కథానాయకులకే పెద్దపీట. ఆ ఆనవాయితీ శ్రీదేవి విషయంలో ఎంత మాత్రం పని చేయలేదు. శ్రీదేవి హీరోయిన్ అయితే చాలు తమ వ్యాపారానికి ఢోకా లేదనే విధంగా నిర్మాతలు, దర్శకులను తన కాల్‌షీట్ల కోసం క్యూ కట్టించారామె. శ్రీదేవి లేని సినిమాను వెలితిగా భావించేవారు ప్రేక్షకులు. అదీ ఆమె స్టార్‌డమ్. అందుకే 1980వ దశకం శ్రీదేవికి స్వర్ణయుగం. లేడీ సూపర్‌స్టార్‌గా ఎదిగిన ఆమె రెమ్యునరేషన్ అగ్ర హీరోలతో సరిసమానంగా ఉండేదంటారు. అందుకే భారతదేశ వెండితెర చరిత్రను ఎవరైనా లిఖించదలిస్తే శ్రీదేవికి కచ్చితంగా ఒక అధ్యాయం కేటాయించాల్సిందే. శ్రీదేవి కోలీవుడ్‌లో తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించి బాలీవుడ్‌లో స్థిరపడినప్పటికీ ఆమె వంశ మూలాల దగ్గర నుంచి సినిమాల వరకు తెలుగు ప్రాంతం, ఇక్కడి ప్రజలతోనే అనుబంధం ఎక్కువ. శ్రీదేవి తాత తిరుపతికి చెందినవారు. తర్వాత వ్యాపారం కోసం తమిళనాడుకు మకాం మార్చారు. శ్రీదేవి బాల్యం తిరుపతిలోనే గడిచింది. ఆమె నటించిన 300 సినిమాల్లో తెలుగు చిత్రాలే ఎక్కువ. ఆమెతో అత్యధిక చిత్రాలు నిర్మించిన దర్శకుడు కూడా తెలుగువారే. కాబట్టి శ్రీదేవి అగ్రతారగా వెలుగొందడానికి తెలుగు గడ్డపైనే బలమైన బీజాలు పడ్డాయనడంలో సందేహం లేదు. తెలుగులో అగ్ర నటులు ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబు, చిరంజీవి, వెంకటేష్, నాగార్జున తదితరుల సరసన శ్రీదేవి నటించారు. హీరోల్లో రెండు తరాల వారితో హీరోయిన్‌గా నటించింది ఆమె ఒక్కరే. అందుకే తెలుగు ప్రజల హృదయాల్లో నాటికీ నేటికీ 'దేవత'గా గూడుకట్టుకున్నారు. ఒక్క తెలుగులోనే కాదు, తమిళంలో రజనీకాంత్, కమల్‌హాసన్, హిందీలో అమితాబ్, అనిల్‌కపూర్, రాజేశ్ ఖన్నా, జితేంద్ర, వంటి యోధానుయోధులతో నటించడం శ్రీదేవికే సాధ్యమైంది. ఆమెను ఎంతగా పాత్రలు వెతుక్కుంటూ వచ్చాయో అవార్డులు, రివార్డులూ అంతే. భారత ప్రభుత్వం ప్రదానం చేసిన పద్మశ్రీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తమ నటి, ఫిలింఫేర్ ఇత్యాది ఎన్నో అవార్డులు, సత్కారాలు శ్రీదేవి సొంతమయ్యాయి. బోనీకపూర్‌తో వివాహం అయ్యాక 1997 నుంచి దశాబ్దంన్నరపాటు నటనకు దూరమైనా అభిమానులు శ్రీదేవిని మర్చిపోలేదనడానికి నిదర్శనం అనంతరం ఆమె నటించిన ఒకటి రెండు సినిమాల ఘన విజయాలు. సినిమారంగంలో సత్తా చూపి వివాదాలకు దూరంగా ఉన్న శ్రీదేవి మృతి చెందారన్న వార్త అభిమానులను శోకసంద్రంలో ముంచగా ఆమె మరణంపై గంటకో తీరుగా అనుమానాలు రేకెత్తించడంతో మరింత కలత చెందుతున్నారు. శనివారం అర్ధరాత్రి దాటాక తీవ్రమైన గుండెపోటుతో దుబారులో తాను బస చేసిన హోటల్‌లోని బాత్‌రూంలో శ్రీదేవి కుప్పకూలగా ఆస్పత్రికి తరలించేలోపు ప్రాణాలు విడిచారని తొలుత వెల్లడైంది. ఆదివారం సాయంత్రానికే ప్రత్యేక విమానంలో మృత దేహాన్ని ముంబయికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారన్నారు. శవ పరీక్ష పూర్తయినప్పటికీ ఫోరెన్సిక్ నివేదిక రానందున మృతదేహం తరలింపు సోమవారం ఉంటుందన్నారు. ఇప్పుడేమో శ్రీదేవి గుండెపోటుతో కాదనీ, ప్రమాదవశాత్తు బాత్‌టబ్‌లో పడి చనిపోయారని దుబారు ఫోరెన్సిక్ డిపార్టుమెంట్ పేర్కొందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె మృతిలో కుట్ర, నేర పూరిత కోణం లేదంటూనే పోలీసులు తదుపరి విచారణను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు బదిలీ చేశారు. ఆమె శరీరంలో మద్యం నమూనాలు ఉన్నాయంటున్నారు. మృతదేహం తరలింపులో జాప్యం కారణంగా సర్వత్రా ఆందోళన అధికమైంది. మితిమీరిన స్థాయిలో సౌందర్య సాధనాల వాడకం, శస్త్ర చికిత్సలు, మానసిక ఒత్తిళ్లు 54 ఏండ్లకే శ్రీదేవి మరణానికి కారణమన్న వాదన బయలుదేరింది. పలువురు సెలబ్రిటీల జీవితాలు విషాదాలతో ముగిసిన అనుభవం ఉన్న దరిమిలా నివాళులతో సరిపెట్టకుండా శ్రీదేవి మృతిపై వాస్తవాలు వెల్లడించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉంది. అవసరమనుకుంటే సమగ్ర విచారణ జరిపించాలి. ప్రస్తుతం దుబారులో బోనీకపూర్‌ను విచారిస్తున్నట్టు సమాచారం. అకాల మరణం చెందిన శ్రీదేవికి నివాళి.


ఇదేం ప్రజాస్వామ్యం!

ప్రపంచ వ్యాపితంగా ప్రజాస్వామ్య ఎన్నికల పద్ధతిని ఏకపక్ష పాలనవైపు, ఏక వ్యక్తి పెత్తనం వైపు మరల్చడం ఆందోళన కలిగిస్తున్నది. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ నుంచి భారత దేశంలో నరేంద్ర మోడీ వరకూ ఆఖరుకు రెండు తెలుగు రాష్ట్రాలతో సహా ప్రభుత్వాధినేతల పోకడలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. ఏమంటే మాకు ప్రజలు ఎన్నికల్లో ఓట్లేశారన్నది సమాధానంగా వుంటున్నది. ఎన్నికల మెజార్టీ ఉన్నంత మాత్రాన మొత్తం రాజకీయ రాజ్యాంగ వ్యవస్థలను తలకిందులు చేసేంత అధికారం లభిస్తుందా అనేది పెద్ద సవాలుగా మారుతున్నది. పాశ్చాత్య మేధా వులు సిద్ధాంతకారులు కూడా ఈ వాస్తవాన్ని అంగీకరించాల్సి వచ్చింది. వారు దీనికే ప్రజారంజక నియంతృ త్వం (పాపులిస్టు అధారిటేరియనిజం) అని నామకరణం చేశారు. ఆసియా ఆఫ్రికా యూరప్ దేశాలలో అమెరికా ఖండంలో ఎన్నికల ద్వారా వచ్చిన నాయకులే ఇష్టానుసారం వ్యవహరించడం ప్రత్యర్థులను అణచి వేయడం సర్వసాధారణమైయింది.

ఈ రాజకీయార్థిక పెత్తనానికి మీడియా కూడా తోడై ప్రజలకు సరైన సమాచారం కూడా రాకుండా చేస్తున్నది. ముందే నిర్ధారించిన ఎజెండా ప్రకారం నడిపించడం జరుగుతున్నది. పాశ్చాత్య మీడియాధినేతలైన రూపర్ట్ మర్డోక్ వంటివారు గానీ భారతదేశంలోనూ తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రాబల్యం వహిస్తున్న మీడియాధిపతులు గానీ ఏది ఎలా రాయాలి ఏ మేరకు చెప్పాలి, చూపాలి ముందే నిర్ణయించేస్తున్నారు.

జనస్వామ్యమా?ధనస్వామ్యమా?

ఏకధృవ ప్రపంచమనే ప్రచారంలో అగ్రరాజ్యాధిపత్య పీఠాధిపతి ఒకరు అంత వికృతంగా వినాశకరంగా మాట్లాడగలరని వ్యవహరిస్తారని అంతకు ముందు కొందరి ఊహలో కూడా లేదు. తన తండ్రి ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన కారణంగా తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆయన కుమారుడు వ్యాఖ్యానించాడంటే అహంభావం ఏ స్థాయిలో వుందీ తెలుస్తోంది. నిజానికి ఇది ఏకధృవ ప్రపంచం కాదు గనక బహుళ ధృవాలు




పనిచేస్తున్నాయి గనక ప్రత్యర్థి శక్తులపై దేశాలపై దుర్భాషలకు దాడులకూ దారితీస్తున్నది. ప్రపంచంలో కొన్ని దేశాలలో వామపక్ష ప్రత్యామ్నాయ శక్తులు విజయాలు అందుకున్నా అనేక చోట్ల మితవాద జాతి దురహంకార శక్తులు అధికారం అందిపుచ్చుకోవడం అందరూ గుర్తిస్తున్న విషయమే. అయితే అంతగా గుర్తించబడని అంశం ఈ అధికారిక నిరంకుశత్వం. (కొంతమంది ఈ జాబితాలో చైనాను వెనిజులా వంటి వాటిని చేర్చి మాట్లాడటం పొంతనలేని విషయం.) బూర్జువా ప్రజాస్వామ్యం ఎప్పుడూ సంపూర్ణమైంది కాదనీ, సార్వత్రిక ఓటింగు ఉన్నా అక్కడ గుత్తాధిపతుల మాటే చెల్లుతుందని అనుభవం చెబుతున్న సత్యం. రాచరిక భూస్వామ్యంతో పోలిస్తే బూర్జువా ప్రజాస్వామ్యం మెరుగైంది కావచ్చు. గానీ అక్కడ జనస్వామ్యం ధనస్వామ్యంగానే ఉంటుంది. ప్రత్యామ్నాయ శక్తుల పెరుగుదలను అడ్డుకోవడానికి నిర్బంధాలూ నిరంకుశత్వాలతో పాటు అనేక రాజకీయార్థిక ప్రలోభాలనూ కొన్ని సంక్షేమ పథకాలనూ కూడా ఈ రాజ్యాలు అమలు చేశాయి. సామ్యవాదానికి విరుగుడు సంక్షేమ రాజ్యమేనని ప్రచారం చేశాయి. అయితే సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం సోషలిజానికి ఎదురుదెబ్బల తర్వాత వారికి ఆ అవసరం లేకుండా పోయింది. సామ్రాజ్యవాద ప్రపంచీ కరణ పథకం నిరాఘాటంగా ప్రపంచ వ్యాపితంగా అమలు కావాలంటే ప్రజాస్వామ్య విలువలూ ప్రజాఉ ద్యమాలూ వారికి ప్రమాదంగా కనిపిస్తుంటాయి. అభివృద్ధి జపంతో వాటిపై దాడి చేయాలి.

భారతీయుల అనుభవం

సిద్ధాంతాలు విధానాలతో నిమిత్తం లేని అభివృద్ధి ఒక బూటకపు తతంగమే. అభివృద్ధి అంటే ఎవరి అభివృద్ధి? కొద్దిమంది కోటీశ్వరులదా? లేక కోట్లమంది సామాన్యులదా? ఈ మూడేండ్లలో సంపదల తరలింపు భారీగా జరిగి పది శాతం చేతుల్లోనే 63శాతం ఆస్తులు చేరాయి. అట్టడుగు వర్గాల వారికి సామాజిక న్యాయమే గాక అల్ప సంఖ్యాకుల హక్కులు కూడా నిరాకరించబడుతుంటాయి. అయినా స్వచ్ఛభారత్ మేకిన్ ఇండియా వంటి నినాదాలు మార్మోగుతుంటాయి. జాతి మతం వంటి వాటికి తమవైన నిర్వచనాలిచ్చి వాటిని ఏమాత్రం విమర్శించినా దేశద్రోహమన్నట్టు చిత్రించడం సినిమాలు మీడియాలు సోషల్‌మీడియాలపైన కూడా దాడి చేయడం ట్రోల్సును ఉసిగొల్పడం, మానవులకన్నా గోవుల రక్షణ జపం ఎక్కువై నరమేధాలు జరగడం ఇవన్నీ ఆందోళనకరమైన విషయాలే. రాజ్యాంగం మొదటి అధికరణంలోనే చెప్పుకున్న రాష్ట్రాల సమాఖ్య అంశాన్ని విస్మరించి కేంద్రం ఏకపక్షంగా నిర్ణయాలు చేయడం నోట్లరద్దు వంటివాటిపై రిజర్వ్‌బ్యాంకును కూడా పాత్ర లేకుండా నిర్ణయం తీసుకోవడం చెప్పాలంటే చాలా ఉదాహరణలున్నాయి. సైన్యం ఎన్నికైన ప్రభుత్వానికి లోబడి రాజకీయ రహితంగా వుండాలనే ప్రాథమిక సూత్రం కూడా పాటించకుండా సైనిక దళాల ప్రధానాధికారి ఓవైపు ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ మరోవైపు అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా సమాధానం లేదు. మత మార్కెట్ తత్వాల అడకత్తెరలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టడం చాలా పోరాటంతో గాని సాధ్యం కాదు. మోడీ ఏకవ్యక్తి పోకడలపై ప్రతిపక్షాలే గాక అరుణ్‌శౌరి, యశ్వంత్‌సిన్హా వంటివారు కూడా తిరుగుబాటు చేయాల్సి వచ్చింది. ట్రంప్‌కు ఎంతగా వంతపాడినా భారతీయుల హెచ్ 1బీ వీసాతో పాటు అన్నిటినీ గండంలో పడేశారు. మీరు మీ ప్రయోజనాలు చూసుకుంటే మేము మాత్రం చూసుకోవద్దా...

అని దావోస్ శిఖరాగ్ర సభల సూటిగానే చెప్పారు. దేశదేశాల్లో వారి సైనిక ఉనికి రకరకాల రూపాల్లో కొనసాగుతూనే ఉంది. స్వ దేశంలోనూ ముస్లింలను వేధించే అనేక చర్యలకు పాల్పడుతున్నారు. జాతి వివక్ష పెరుగుతున్నది. మీడియా కావలసినంత ప్రచారం ఇస్తున్నా దానిపై రోజూ విరుచుకుపడుతున్నారు. చైనాను బెదిరించడం, ఉత్తర కొరియాపై సైనిక కవ్వింపులూ, వెనిజులాలో కుట్రలూ క్యూబా వంటి దేశాలపట్ల గత విధానాలను తిరగదోడటం, జెరూసలెంను రాజధానిగా గుర్తించడం ద్వారా ఇజ్రాయిల్‌కు మరోవైపు నిరంకుశ సౌదీ అరేబియాకు పూర్తి వత్తాసునివ్వడం, అనేక అంతర్జాతీయ ఒప్పందాలను తోసిరాజనడం ఇవన్నీ అమెరికా పాలకుల ఆధిపత్య ధోరణులకు నిదర్శనాలు.

బుద్ధుడు సందేశాలు



రాహులుడు

తన భర్తవలె మట్టి పాత్రలో నియమిత సమయంలో ఆహారం తీసుకొనసాగింది. పట్టె మంచాలు పట్టు పరుపులు వదిలివేసి ఆయనవలె నేలమీద పడుకొంటున్నది. రాజకుమారులు కొందరు ఆమెను వివాహం చేసుకొనడానికి సిద్ధమైనా ఆమె అంగీకరించలేదు. తానింకా సిద్ధార్థుని భార్యనే అని సమాధానం ఇచ్చింది. అందువలన ఆమెను క్షమించండి." కరుణామూర్తి బుద్ధుడు సాంత్వన వచనాలతో యశోధరను ఊరడించాడు. గత జన్మలలో ఆమె ఎంతో పుణ్యం చేసుకొన్నదని, తనకు మళ్లీ మళ్లీ సాయపడుతున్నదని శ్లాఘించారు. మానవ జాతికి ఉన్నతోన్నతమైన లక్ష్యం జ్ఞానోదయం. దాన్ని సాధించడానికి బోధిసత్త్వుడు చేసిన కృషికి ఆమె సచ్ఛీలం, సౌకుమార్యం, భక్తి తోడై అమూల్యమైన సహాయం చేశాయి. ఆమె ఎంత పవిత్రమైనదంటే ఒక బుద్ధునికి భార్య కావాలని ఆమె వాంఛించింది. ఇప్పుడిది ఆమె కర్మ ఫలితం. పుణ్యఫలం. ఆమె దుఃఖం వర్ణించరానిది. అయినప్పటికీ ఆమె ఆధ్యాత్మిక వారసత్వం చుట్టూ ఆవరించి ఉన్న వైభవం యొక్క చైతన్యం, జీవితంలో ఆమె అనుసరించిన పాతివ్రత్య ధర్మం, ఆమె దుఃఖాలను బ్రహ్మానందంగా మారుస్తాయి. ఆమె వేదనను పోగొడుతాయి, అని బుద్ధుడు వివరించాడు.

రాహులుడు

తథాగతుని ఆగమనం కపిలవస్తులో సంచలనం సృష్టించింది. జనంలో, బంధుమిత్రుల లో పరివర్తనకు కారణమైంది. ఆయన బోధనలు విని పలువురు 'బుద్ధం' శరణం గచ్ఛామి" అని ఆయన సిద్ధాంతాన్ని స్వీకరించారు. అలా బౌద్ధ మతాన్ని స్వీకరించిన వారిలో సిద్ధార్థుని సవతి సోదరుడు, ప్రజాపతి కుమారుడు అయిన నందుడు, బావ మరిది దేవదత్తుడు, మంగలి ఉపాలి, తత్త్వవేత్త అనిరుద్ధుడు ఉన్నారు. కొన్నేళ్లు తర్వాత సిద్ధార్థుని దాయాది అయిన ఆనందుడు కూడా సంఘంలో చేరాడు. ఆనందుడు బుద్ధుని అత్యంత ప్రియతమైన శిష్యుడు. ఆయనకు బాగా నచ్చినవాడు. బుద్ధిమంతుడు, సుకుమార హృదయుడు. ఆనందుడు బుద్ధునికి చివరి వరకు తోడుగా ఉన్నాడు. బుద్ధుడు కపిలవస్తు వచ్చిన తర్వాత ఏడవ దినాన యశోధర తన తనయుడైన ఏడేళ్ల రాహులునికి రాజకుమారునికి తగిన దుస్తులు వేసి ఇలా చెప్పింది. "కుమారా! బ్రహ్మ వర్చస్సుతో ప్రకాశిస్తున్న ఈ మునీశ్వరుడు నీ తండ్రి. ఆయన వద్ద గొప్ప నిధులు నాలుగు ఉన్నాయి. ఆయన దగ్గరకు వెళ్లి వాటిని ఇమ్మని అర్థించు. తండ్రి ఆస్తికి కుమారుడే గదా వారసుడు!" రాహులుడు బిత్తరపోయాడు.

దిన ఫలాలు

బుధవారం -28-2-2018

మేషం: ఎంతగా శ్రమించిన ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటుంది. కొత్త ప్రయత్నాలలో ఎదురైన ఆటంకాలు కొంతవరకు తొలగిపోతాయి. వస్తులాభం ఉంది.

వృషభం: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. జీవితభాగస్వామి నుంచి ధన, వస్తులాభాలు పొందుతారు. వాహనసౌఖ్యం ఉంది.

మిథునం: గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. ప్రముఖులను కలుసుకుంటారు.

కర్కాటకం: బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారం కావడంతో ఊరట చెందుతారు. కుటుంబసభ్యుల నుంచి సహాయసహకారాలు లభిస్తాయి. వస్తులాభం ఉంది.

సింహం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ఆదరణ పెరుగుతుంది. విలువైన వస్తువులు, వస్త్రా లు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.శుభవార్తలు అందుకుంటారు.

కన్య: కుటుంబంలో సమస్యలు ఎదురైనా తెలివిగా అధిగమిస్తారు. భూ వివాదాలు పరిష్కారమవుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. అనారోగ్యసమస్యల నుంచి బయటపడతారు.

తుల: ప్రయాణాలు లాభిస్తాయి. సన్నిహితులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

వృశ్చికం: బంధువుల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుంచి అందిన ఆహ్వానాలు ఆనందం

ధనస్సు: సోదరులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. అధిక శ్రమ మినహా ఫలితం ఉండదు. విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. అనారోగ్యసమస్యల నుంచి బయటపడతారు.

మకరం: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. రుణవిముక్తి లభిస్తుంది.

కుంభం: మిత్రుల నుంచి కీలక సమాచారం అందుతుంది. విందువినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

మీనం: గృహ, వాహనయోగాలు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. సన్నిహితుల నుంచి అతి ముఖ్యమైన సమాచారం.

ఆరోగ్యం

యాలకులతో ఆరోగ్యం



భారతీయులు తమ వంటల్లో యాలకులను ఎక్కువగా వేస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎన్నో శతాబ్దాలుగా యాలకులను మనం వంటల్లో ఉపయోగిస్తున్నాం. అయితే మీకు తెలుసా..? కేవలం వంటలకే కాదు, అనారోగ్య సమస్యలను నయం చేయడంలోనూ యాలకులు అద్భుతంగా పనిచేస్తాయి. అవును, మీరు విన్నది కరెక్టే. పలు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. ఈ క్రమంలోనే రోజూ 3 సార్లు భోజనం చేసినప్పుడల్లా ఒక యాలక్కాయను నమిలి అలాగే తింటే దాంతో ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. యాలకులను రోజూ తినడం వల్ల ఒంట్లో ఉన్న కొవ్వు అంతా కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు.

2. జీర్ణప్రక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. ఆకలి బాగా వేస్తుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం సమస్యలు ఉండవు.


3. పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్తం ఎక్కువగా తయారవుతుంది.

4. శరీరంలో పేరుకుపోయే విష, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.

5. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి.

నోట్: యాలకులను తినడం మంచిదే అయినా వాటిని మోతాదుకు మించి తినరాదు. ఒక వేళ అలా తింటే ఛాతిలో అసౌకర్యంగా ఉంటుంది. ఛాతి నొప్పి రావచ్చు. శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. యాలకులను ఎక్కువగా తీసుకుంటే గాల్ స్టోన్స్ వస్తాయి. హెచ్ఐవీ మందులు వాడేవారు, యాంటీ కాగ్యులెంట్స్, లివర్ వ్యాధులకు, డిప్రెషన్‌కు మందులు తీసుకునేవారు, ఆస్పిరిన్ వాడేవారు, ప్లేట్‌లెట్లు పెరిగేందుకు, గాల్ స్టోన్ మెడిసిన్స్ వాడేవారు, ఐబీఎస్ మందులు వాడే వారు యాలకులను తినకపోవడమే మంచిది.

చరిత్రలో ఫిబ్రవరి 28



జాతీయ విజ్ఞాన దినోత్సవము.

దర్జీల దినోత్సవము.

1928 : ప్రముఖ విద్యా, సాహితీ, సామాజిక వేత్త తుమ్మల వేణుగోపాలరావు జననం (మ.2011).

1948 : ప్రముఖ రంగస్థల నటీమణి రాజేశ్వరి పువ్వుల జననం.

1963 : భారత ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ మరణం (జ.1884).

1976 : అమెరికన్ నటి మరియు మాజీ ఫ్యాషన్ మోడల్ అలీ లార్టర్ జననం.

2014 : బహుగ్రంథ రచయిత, సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ ట్రస్టు స్థాపకుడు జానమద్ది హనుమచ్ఛాస్త్రి మరణం. (జ.1926)

1927 : భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన కృష్ణకాంత్ జననం (మ.2002).కృష్ణకాంత్ ((28 ఫిబ్రవరి 1927 జూలై 2002) భారత ఉపరాష్ట్రపతి గాను మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గాను వివిధ ఉన్నత పదవులు నిర్వహించిన రాజకీయ నాయకుడు. కృష్ణకాంత్ రాజకీయ జీవితం లాహోర్ లో విద్యార్థిదశలో క్విట్ ఇండియా ఉద్యమంతో మొదలయింది. యువకునిగా భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొని తర్వాత రాజకీయాలలో ప్రవేశిం చాడు. ఇందిరా గాంధీ హయాంలో భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి యంగ్ టర్క్ బ్రిగేడ్ లో పాల్గొన్నాడు. భారత పార్లమెంట్ లోను కాంగ్రెసు లో వివిధ పదవులు నిర్వహించి తర్వాత కాలంలో జనతా పార్టీ మరియు జనతాదళ్‌లో చేరారు. కృష్ణకాంత్ పౌరహక్కుల సంఘానికి వ్యవస్థాపక జనరల్ సెక్రటరీగా జయప్రకాష్ నారాయణ్ ప్రెసిడెంట్‌గా 1976లో పనిచేశారు. అత్యవసర పరిస్థితిని ఎదిరించి నందుకు 1975లో భారత జాతీయ కాంగ్రెసు నుండి బహిష్కరించబడ్డాడు. తర్వాత 1980 సంవత్సరం వరకు లోక్ సభ సభ్యునిగా పనిచేశారు. ఇతడు రైల్వే రిజర్వేషంస్ మరియు బుకింగ్స్ కమిటీకి ఛైర్మన్ గా 1972 -1976 ల మధ్య పనిచేశాడు. మధులిమాయె తో కలిసి 1979 లో మొరార్జీ దేశాయి ప్రభుత్వాన్ని పడగొట్టడంలో కీలక పాత్ర పోషించాడు. ఇతడు భారత అణువిధానాలను తీవ్రంగా సమర్థించాడు. కృష్ణకాంత్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్‌గా వి.పి.సింగ్ ప్రభుత్వం 1989 లో నియమించింది. ఇతడు ఆ పదవిలో అత్యంత ఎక్కువకాలం అనగా ఏడు సంవత్సరాలు ఉపరాష్ట్రపతి గా ఎన్నుకోబడ్డ వరకు కొనసాగాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఆశ్రితకల్ప భూరుహమై సప్తాచలమున అర్చావతారమున వేంచేసి యున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రతిదినము ఆరాధనాంగముగ కొలువు (ఆస్థానోత్సవము) జరుగును. శ్రీస్వామివారికి ప్రతిదినము ఆరాధనాంగముగ కొలువు జరుగును. శ్రీ స్వామివారికి ప్రతిదినము ఉష:కాలమునకు పూర్వమే సుప్రభాతము జరిగి విశ్వరూపదర్శనము ప్రారంభమగును. ఆ విశ్వరూప దర్శనమందు రాత్రియందు శ్రీస్వామివారికి బ్రహ్మాదులు ఆరాధనము చేసి తీర్థస్వీకారము చేయగా మిగిలిన తీర్థమును విశ్వరూప దర్శన పరాయణులగు భక్తులకు వినియోగమైన వెంటనే శుద్ధి జరిగి ఆరాధనాంగముగా తోమాలసేవ ప్రారంభమగును. దివ్యప్రబంధ పారాయణము, చతుర్వేదపారాయణము జరుగుచుండపరిమళ పరిపూర్ణములగు వివిధములైన పుష్పమాలలను ఆరాధకులు శ్రీస్వామివారికి సమర్పించెదరు. తరువాత కొలువు శ్రీనివాసమూర్తి సువర్ణద్వారము ముందుగల ఆస్థానమండపమునందు అమర్చియున్న సింహాసనమునకు సువర్ణ ఛత్రము, వింజామరలు మొదలగు రాజ మర్యాదలతో వేంచేయుదురు. అచ్చట శ్రీవారికి ఆరాధకులు శ్రీవారి పాదములయందు మన్త్రపుష్పమును సమర్పించెదరు. మిరాశీదార్లు దివ్యప్రబంధములను, చతుర్వేదములను, వేదాంగములను ఇతిహాసపురాణములను,కర్మసూత్రములను, బ్రహ్మ సూత్రములను వినిపించెదరు. పంచాంగములో నాటిదినమున జరుగు తితి వార నక్షత్ర యోగ కరణాదులను విశేషములను పరదినమునందు జరుగు తిథివార నక్షత్రయోగి కరణాదులను విశేషములను వినిపించెదరు. తరువాత శ్రీస్వామివారికి పూర్వదినము నందు వచ్చిన ఆదాయమును నాణెముల వారిగా లెఖ్ఖలను వినిపించెదరు. పూర్తికాగానే గుడుమిశ్రమగు తిలపిష్టము శ్రీవారికి నివేదనముజరిగి హారతి అయి జియ్యంగార్లకు అధికారులకు మర్యాదలు జరిగి గోష్ఠికి ఆ ప్రసాదము వినియోగము చేయబడును. తరువాత శ్రీస్వామివారు కొలువుచాలించి రాజమర్యాదలతో సన్నిధికి వేంచేయుదురు.

సకల కల్యాణగుణాకరుడై సకల కల్యాణప్రదాతయగు

కల్యాణోత్సవము



తిరుమలయందు వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రతినిత్యము భక్తజన ప్రార్థనా పూర్వకముగ కల్యాణోత్సవములు జరుగును.

కల్యాణ ప్రార్థనానిర్వహణ కాముకులై భక్తాగ్రేసరులగు యజమానులు కళత్ర పుత్రమిత్ర బంధు సమేతముగా శ్రీస్వామివారి రంగమండపమునకు వచ్చి శ్రీస్వామివారికి రాకకై నిరీక్షించుచుండ, శ్రీస్వామివారు ప్రాత:కాలారాధనమును మాధ్యాహ్నికారాధనమును పూర్తి అయిన వెంటనే తమ పట్టమహిషులగు శ్రీ భూదేవులతో సహ సువర్ణ తిరుచ్చియందు వేంచేసిన వాహనములో ఆనందనిలయ విమాన ప్రదక్షిణముగా పరివారములతో మంగళవాద్యములతో రంగమండపమునకు వేంచేసి భక్త జనము నిర్నిమేషులై అత్యానందముతో చూచుచుండ ఆ వాహనము వీడి శ్రీమలయప్పస్వామివారు ఒక సువర్ణ పీఠమును, శ్రీభూదేవులు మరియొక సువర్ణ పీఠమును అలంకరించెదరు. వెంటనే ఆచార్యుడు కల్యాణసంబంధమగు వైదికతంత్రము నారంభించి క్రమముగా శ్రీవారి యొక్కయు శ్రీ భూదేవులయొక్కయు గోత్ర ప్రవర పూర్వకముగా మంగళసూత్రధారణము మొదలగు కల్యాణ ధర్మములను నడిపించెదరు. పిమ్మట శ్రీవారు శ్రీభూదేవులు పుష్పమాలికలను మార్చుకొందురు. శ్రీవారి పార్శ్వమున శ్రీభూదేవులు తమ స్వస్థానము నలంకరించెదరు. పిదప అక్షతారోపణము సదస్సు జరుగును. పిమ్మట శ్రీవార్లకు ప్రసాద నివేదన జరిగి యజమానులకు వస్త్రాది బహుమానములు జరుగును. తరువాత యజమానులు ధర్మపత్నీ సమేతులైన శ్రీవార్లను సేవించి కృతార్థులై మర్యాదలతో తమ తమ స్వస్థానముల ప్రవేశించెదరు.

దేవదేవుడగు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి భక్తజన ప్రార్థనా పూర్వకముగా ప్రతి బుధవారము సహస్ర కలశాభిషేకోత్సవము జరుగును.

శ్రీవారికి ఆరాధనము అయినపిమ్మట బంగారు వాకిలి ముందు ఆరాధనమండప మున ఏర్పరచిన ప్రత్యేక స్నానపీఠములయందు శ్రీభోగ శ్రీనివాసస్వామివారు, శ్రీ భూదేవులతోటి శ్రీమలయప్పస్వామి వారు, శ్రీ సేనాధిపతులవారు వేంచేయుదురు. వెంటనే బంధు, పుత్ర, మిత్రాదులతో కూడిన అభిషేక ప్రార్థనాకాముకులగు యజమానులతో అధికారులతో కూడిన అభిషేక ప్రార్థనాకాముకులగు యజమానులతో అధికారులతో కూడిన భాగవతగోష్ఠి యందు ఆచార్యులవారు అభిషేక సంబంధమగు వైదిక ప్రరాంభించి తీర్థపూర్ణము లగు సహస్రకలశములను నవకలశములను సంస్కరించెదరు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక కల్యాణం సందర్భంగా శ్రీవారిని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీవారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ వేంకటేశ్వరస్వామి, అలివేలుమంగమ్మలకు దేవాలయం అర్చకులు, వేదపండితులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో టిఎస్ఎస్ శర్మ, ధర్మకర్తలు సూరే సతీష్‌కుమార్, బూడిద అప్పారావు, రీసు అప్పలాచారి, అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు, ప్రసాద్, రాజేష్‌లు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

హోదా కోరుతూ..

మార్చి 1న కలెక్టరేట్ల ముట్టడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ నాలుగేళ్లు అయినప్పటికీ ఆ విషయమై బడ్జెట్‌లో బీజేపి ప్రస్తావించకపోవడం అన్యాయమని వైసీపీ జిల్లా నాయకుడు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మంగళవారం ఉదయం పూడిమడకరోడ్డులో గల వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రత్యేక హోదాను కోరుతూ మార్చి ఒకటో తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం కృషి చేస్తున్న ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ముందుగా విశాఖ జీవీఎంసీ ఎదురుగా గల మహాత్మాగాంధీ విగ్రహాన్ని పూలమాల వేసి అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మార్చి ఐదున ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా, మార్చి 21న కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం, ఏప్రిల్ ఆరున వైసీపీ పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక హోదాను కోరుతూ రాజీనామా చేస్తారన్నారు. ఇప్పటికీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమలు స్థాపిస్తామని పలు సదస్సులు నిర్వహించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఒక్క పరిశ్రమ లేదు, ఒక ఉద్యోగం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం తగిన మూల్యం చెల్లించక తప్పదని అమర్‌నాథ్ అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కరణం ధర్మశ్రీ, వరదా కళ్యాణి, గొల్లబాబురావు, బొడ్డేడ ప్రసాద్, అదీప్‌రాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్, దంతులూరి దిలీప్‌కుమార్, మందపాటి జానకిరామరాజు, గొర్లి సూరిబాబు, ఆళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణ అప్పారావు, నారపిన్ని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం కలిసి పోరాడుదాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గత ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్ల ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్‌నాయకులు చెబితే బీజేపీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి, భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆంధ్రప్రదేశ్‌కు బీజేపీ అధికారంలోకి వస్తే 15 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారని డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న కార్మిక కర్షక నిలయంలో ఏర్పాటైన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినప్పటికి ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఏపీ ప్రజలను మోసగించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. విశాఖ సీఐఐ సదస్సుకు విచ్చేసిన కేంద్ర మంత్రి సురేష్‌ప్రభు ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు గురించి ప్రస్తావించకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరికి నిరసనగా మనమంతా కలిసికట్టుగా పోరాటం చేసి ఏపీకి ప్రత్యేక హోదా సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశాఖపట్నానికి మెట్రోరైలు ప్రాజెక్టు వచ్చేస్తుందని కేంద్ర నాయకులతో పాటు రాష్ట్రానికి చెందిన టీడీపీ నాయకులు పలుమార్లు పత్రికా ప్రకటనలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ నేటికి విశాఖపట్నం మెట్రో డీపీఆర్ ప్రాజెక్టు రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికీ పంపలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చే వరకు దశల వారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క కార్యాలయాలన్నింటిని దిగ్బంధం చేసినప్పుడే బీజేపీ ప్రభుత్వం దిగివస్తుందని రత్నాకర్ అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేది బీజేపీ, తెచ్చేది టీడీపీ అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతో పాటు టీడీపీ, బీజేపీ నాయకులు పగాల్భాలు పలికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ఆ మాటను మరిచారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ఇందులో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమల స్థాపనకు ఇప్పటికీ మూడుసార్లు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి సదస్సులు నిర్వహించారని ఈ సదస్సులపై ఉన్న ప్రేమ ప్రత్యేక హోదాను తీసుకురావడంలో ఉంటే నిరుద్యోగ సమస్య ఉండదన్నారు. విభజన చట్టంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ ఒక్క పైసాను కూడా నిధులను విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు 60వేల కోట్ల రూపాయలు మాత్రమే నిధులను విడుదల చేశారని ఆయన అన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎస్ భద్రం, ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు కొణతాల హరినాథ్‌బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు, పెంటకోట జగన్నాథం, మళ్ల సత్యనా రాయణ, పోస్టల్ యూనియన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, బొట్టా చిన్నియాదవ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కాత్యాయిని, సూదికొండ మాణిక్యాలరావు, బుగిడి సూకఅప్పారావు, కోరుబిల్లి శంకరరావు, భీశెట్టి కృష్ణఅప్పారావు, విల్లూరి రాము, దళితనాయకులు పావాడ కామరాజు తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం

చేపల మార్కెట్‌కు స్థలం కేటాయింపు



భూమి పూజ చేస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్

మత్స్యకారులు సమాజంలో ప్రత్యేక భాగమని వారికి సౌకర్యాలు కల్పించాల్సిన భాధ్యత ఉందని స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిహెచ్‌పివి గేటు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో చేపల మార్కెట్ నిర్వహించుకొనేందుకు స్థలాన్ని కేటాయించారు. నేడు మార్కెట్ నిర్వహణకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి వారికి అంకితం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వార్డులో 5 వందల చదరపు గజాల స్థలాన్ని కేటాయించి శాశ్వత షెడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అప్పటి వరకూ ఈస్థలంలో మార్కెట్ నిర్వహణకు అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదెపా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సర్వసిద్ధి అనంత లక్ష్మి, మత్స్యకారులు, స్థానిక వార్డు తెదెపా నేతలు పాల్గొన్నారు.

రుణాల మంజూరు సులభతరం చేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు మంజూరు చేసి వారికి స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ నిజమైన పేదలకు అవి చేరటం లేదు. వారికి అందించడంలో బ్యాంకుల సహకారం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీల రుణాలు మంజూరులో బ్యాంకుల వైఖరి సులభతరంగా (సరళీకృతంగా) నిబంధనలు ఉండేట్లు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మాత్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ, ఎస్టీలంటే బ్యాంకులు చులకనగా చూస్తున్నారని, అలాగే రూ. 2 లక్షల రుణానికి లక్షరూపాయలు డిపాజిట్ చేయాలన, లేదా షూరిటీలు కావాలని అనడం లేకపోతే కౌన్సిల్ చేయడం జరుగుతుందన్నారు. పేదలకు డిపాజిట్ సొమ్ము ఎక్కడినుంచి వస్తుందని, అలావారికి షూరిటి ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అందువల్ల దళితలకు రుణాలు ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఎలాంటి షూరిటీలు లేకుండా బ్యాంకులనుంచి గానీ, ఎస్సీ కార్పొరేషన్ నుంచి గానీ రుణాలు మంజూరు చేయాలని బ్యాంకులకు తగు సూచనలు ప్రభుత్వం ద్వారా ఆదేశాలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆదినారాయణతోపాటు జిల్లా ప్రధాన కర్త పసలపూడి జాన్, వీర్రాజు, చింతాడ మోహనరావు, సూర్యం, గంట్యాడ ఆదినారాయణ, ఆర్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

అనాధులను అక్కున చేర్చుకుంటున్న వృద్ధాశ్రమం

సేవల పట్ల సర్వత్రా హర్షం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: నిరాశ్రయులకు ఎన్నో ఏళ్ళుగా చేయూతనిస్తున్న వానప్రస్థ వృద్ధాశ్రమం అమ్మఒడిలాంటిదని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఎందరో నిరాశ్రయులకు ఈ వృద్ధాశ్రమం కేంద్రంగా పనిచేస్తోంది. ఈ ఆశ్రమం వ్యాధి పీడితుడైన ఓ వృద్ధునికి ఆసరాగా నిలిచింది. విజయనగరం జిల్లా గంట్యాడ మండలానికి చెందిన గేదెల పైడితల్లి అనే 60 ఏళ్ల వృద్ధుడు పూర్ణామార్కెట్ సమీపంలో అచేతనంగా పడి ఉన్న స్థితిలో చూసిన కొందరు పట్టాభిరెడ్డితోట వానప్రస్థ ఆశ్రమానికి సమాచారం అందించారు. వెంటనే ఆశ్రమ నిర్వాహకులు రొబ్బి నివాస్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వృద్ధుడిని తీసుకుని వచ్చారు. ఆరు నెలలుగా వ్యాధితో నడవడానికి ఇబ్బంది పడుతున్న పైడితల్లికి వైద్యసేవలు అందించారు. తన భార్య పదేళ్ల క్రితమే చనిపోయిందని, తనకు ఎవరూ లేరని ఆ వృద్ధుడు వాపోయాడు. కూలి పనులు చేసుకుని పొట్ట నింపుకొనేవాడినని, గత ఆరు నెలలుగా ఏమీ చేయలేని స్థితికి చేరుకున్నానని విలపించాడు. అదేవిధంగా గత రెండేళ్లగా బిర్లా జంక్షన్ కూడలి వద్ద మతి స్థిమితం లేకుండా, విపరీతమైన జ్వరంతో బాధ పడుతుండగా రోడ్డున పడిన వృద్ధురాలు వేంబు (64) చూచిన ఈ వృద్ధాశ్రమం వారు ఆమెను మానసిక వైద్యశాలకు తరలించారు. కానీ మానసిక ఆసుపత్రి వారు లీగల్‌గా సమాచారం కావాలని అడిగారు. ఆ సమయంలో ఆమె ఆరోగ్యం బాగులేక పోవడంతో ఆమెను వృద్ధాశ్రంలో చేర్చుకుని వైద్య సహాయం అందించారు. అయితే రెండేళ్ల తరువాత ఆమె కొంత తేరుకొని కుటుంబ వివరాలు చెప్ప గలిగింది. ఆమెకు ఇద్దరు పిల్లలని, తమిళనాడులోని నాగపట్నం ప్రాంతానికి చెందిన తన్నీరు పందాల గ్రామంలో నివసించేవారని, భర్త ఒక తాపీమేస్త్రిగా పనిచేసేవాడిని తెలిపింది. అయితే ఈ సమాచారం తమిళనాడు పోలీసులకు అందించగా, గత నెల ఆమె ఆచూకీ తెలుసుకున్న ఆమె కుమారుడు ధర్మలింగం వృద్ధాశ్రమానికి వచ్చి తల్లిని కలిశాడు. ఈ సందర్భంగా ధర్మలింగం మాట్లాడుతూ సొంతవాళ్ళే పట్టించుకోని ఈ రోజుల్లో వానప్రస్థావృద్ధాశ్రమం రెండు ఏళ్ళుగా మతిస్థిమితం లేకుండా రోడ్ న పడి ఉన్న తన తల్లికి ఆశ్రయం కల్పించి తిరిగి తన చెంతకు చేర్చినందుకు ఎప్పటికీ ఈ వృద్ధాశ్రమానికి రుణపడి ఉంటానని తెలిపారు. అదేవిధంగా ఇక్కడున్నా మాతృమూర్తులు వారివారి పిల్లల చెంతకు చేరి ఆనందముగా నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు ఆమెను కుమారునికి అప్పగించారు. ఇలా ఎందరో నిరాశ్రయులకు కనీసం వసతి సౌకర్యములు ఇచ్చిన ఆశ్రమం నిర్వాహకులకు పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

దళితవాడలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



34వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పీలా

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పట్టణంలోని విజయరామరాజుపేటలో దళితతేజం- తెలుగుదేశం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి దళితులందరినీ ప్రగతి పథంలో తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ఆడపిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన కోరారు. 34వ వార్డులో పర్యటించి వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 34వ వార్డులో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు, వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం కొరకు 2.5 కోట్లు నిధులు ఖర్చు పెట్టామన్నారు. రాబోయే రోజుల్లో 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రంలో మహిళలు ఉచితంగా శిక్షణ పొంది తద్వారా ఉపాధి పొందాలన్నారు. గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన 65 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని వారిలో 18 మంది గృహాలను పూర్తిగా నిర్మించుకున్నారని మిగతా వారు కూడా గృహాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. గృహ పథకంలో ఐన పైడమ్మ అనే వికలాంగురాలుకు ఇల్లు మంజూరు చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనంతరం దళితనాయకుడు రేబాక వెంకట్ గృహంలో ఎమ్మెల్యే పీలా అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, డాక్టర్ విష్ణుమూర్తి, బొలిశెట్టి శ్రీనివాసరావు, సబ్బవరపు గణేష్, గోల్డ్ వాసు, పలకా సత్యనారాయణ, యల్లంకి సత్యారావు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మర్తి నారాయణ, బొబ్బిలి నరసింగరావు, దాడి జగన్, పిట్ల రాజు, బొబ్బిలి సురేష్, ఏడిద శ్రీనివాసరావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కృషితోనే రాష్ట్రంలో నిరంతర విద్యుత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

గాజువాక : న్యూస్‌లీడర్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన కృషి ఫలితంతోనే రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం జరుగుతూ ఉందని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాజువాక విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి వ్యవస్థ పేరుతో విద్యుత్ ఉపకేంద్రం స్వాయిసంఘం సలహా సూచనలతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్ ఉండగా విద్యుత్ కోతలు ఉండేవని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత విద్యుత్ కొరత ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న విద్యుత్ సంస్కరణల ద్వారా రాష్ట్రానికి మిగులు విద్యుత్ ఉందని తెలిపారు. తెలంగాణాలో ఇప్పటికీ విద్యుత్ కోతలు ఉన్నాయని గుర్తు చేసారు. విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన అవసరమని తెలిపారు. విద్యుత్ వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు విద్యుత్ సంస్థలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతో పాటుగా గాజువాక తాహాశీల్దార్ చేతన్, తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

- ఆర్టీసీ బస్సు ఢీకొన్న లారీ
- స్వల్పగాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



దెబ్బతిన్న బస్ వెనుకభాగం



గాయపడ్డ ప్రయాణికులు


ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి మండలంలో రేగుపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై బస్టాప్‌లో ఆగిన అనకాపల్లి-పాయకరావుపేట పాసింజర్ బస్సును వెనుక నుంచి లారీ బలంగా ఢీకొనడంతో వెనుక సీటులో కూర్చున్న పది మందికి స్వల్పగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే అనకాపల్లి డిపోకు చెందిన ఏపీ 31 జడ్ 0096 పాయకరావుపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సు రేగుపాలెం సమీపంలో ప్రయాణికుడు దిగుతుండగా అనకాపల్లి నుంచి రాజమండ్రి వెళ్లే లారీ ఏపీ సీజీ9488 వెనుక నుంచి ఢీకొనడంతో బస్సులో వెనుకభాగంలో సీటులో కూర్చున్న ప్రయాణికులకు కాలుకు గాయమైంది. ఈ విషయం తెలిసిన రూరల్ ఎస్ఐ రాము సంఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గ్రామ సంఘాలతోనే దేశాభివృద్ధి :ఎమ్మెల్యే



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: దేశానికి పల్లెటూళ్లే పట్టుకొమ్మలు. అలాగే దేశాభివృద్ధి గ్రామాల సంఘాలతోనే సాధిస్తుందని ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. 68వ వార్డు లక్ష్మీనగర్‌లో నూతనంగా ఏర్పడిన అంబేద్కర్ గ్రామాభ్యుదయ సేవా సంఘాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా తోడ్పాటు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఎప్పుడో ఇలాంటి సంఘాలు ఏర్పడాలన్నారు. ఈ సంఘం ఏర్పాటుతో లక్ష్మీనగర్‌లో ఉన్న మహిళలకు ఆర్థిక లబ్ది చేకూరే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి దుర్గేష్, కాకర కాంతమ్మ, సత్యకళ, చిన్నమమలు స్థానిక నేతలు పాల్గొన్నారు.

చంద్రబాబు 40 రాజకీయ వసంతాల వేడుకలు



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసి 49 వార్డు ప్రకాశ్‌నగర్ ఏడు గుళ్ళ వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం.చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే గా నేటికి 40 పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం 49 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేష్ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొట్టమొదటిసారి ఎన్నికలలో చంద్రగిరి నియోజక వర్గం నుండి పోటీ చేసిన చంద్రబాబునాయుడు 2494 ఓటు ఆధిక్యంతో ఎమ్మెల్యేగా 27 ఫిబ్రవరి 1978లో విజయం సాధించారు. చంద్రబాబునాయుడు పులిచర్ల సమితి యువజన నాయకుడు నుండి చంద్రగిరి నుండి ఎమ్మెల్యే నుండి ముఖ్యమంత్రి వరకు ఓటమిలేని నాయకుడు మన చంద్రబాబునాయన్నారు. ఈ కార్యక్రమంలో జోజి, పొలిరెడ్డి, సత్తిబాబు, శ్రీలక్ష్మి, ఆది, కృష్ణ పాల్గొన్నారు.

ఎన్ఏడీలో.. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని వారి శ్రేయస్సు కోసం దీర్ఘ ఆలోచనలతో ప్రణాళికలు రూపొందించడంలో తనకు తానే సాటి అని టీడీపీ నగరకార్యదర్శి మండలపు వాసుదేవరావు చౌదరి అన్నారు. ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 42 వార్డు శాంతినగర్ సామాజిక భవనంలో రాజకీయ రంగంలో 40 ఏళ్ళ అయినా సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో వార్డు కార్యదర్శి పూసపాటి బలభద్రరాజు, భోగినేని సుబ్బారావు చౌదరి, సాంబశివరావు బొత్స గౌరి, రవణమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

షిరిడి సాయి జ్ఞానమందిరం

దర్బార్ ప్రతిష్ఠ మహోత్సవాలు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41 వార్డు, సుభాష్‌నగర్, ఊర్వశి జంక్షన్ బిటిఐ కూడలిలో శ్రీ షిరిడి సాయి జ్ఞానమందిరం సహిత సాయి దర్బార్ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి విశేష పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోకజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు హాజరయ్యి స్వామి వారిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసారు. మధ్యాహ్నం నుండి అన్న సమారాధన జరిగింది. ఈ సాయి దర్బార్ ప్రతిష్ఠా మహోత్సవాలు ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ అంపోలు సాయి రాజేష్ శర్మ పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ నేతేటి రుద్ర వర్ధన్ నాగేశ్వరశర్మ ఆధర్యంలో వేద పండితుల ఆలయ కమిటీ గ్రామ పరిసర గ్రామ భక్త జనులు సహాయ సంపత్తితో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు, టీడీపీ నాయకులు పెంటకోట అజయబాబు, కార్తిక్ (కుట్టా), మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవుడి పేరుతో మోసం

బాధిత మహిళకు చుక్కలు చూపిస్తున్న ఖాకీలు



బచ్చుల శ్రీమూర్తులు పైల్ ఫోటో



బాధితురాలు ఎ. సంతోషి

గాజువాక : న్యూస్‌లీడర్

దేవుడు పేరుతో వ్యాపారం చేయడం బచ్చల శ్రీమూర్తులకు వెన్నతో పెట్టిన విద్య. జనాల సెంటుమెంటును సొమ్ము చేసుకోవడమే ఆయనకు అందెవేసిన చెయ్యి, అదే ఆయనకు ఆధాయవనరు కూడా. ఇదే తరహాలో డొనేషన్ల పేరుతో దండుకోవడమేకాకుండా వ్యాపారం పేరుతో పేదలకు సైతం మాయమాటలు చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించి వారిని బిచ్చగాళ్ళను చేసే నైపుణ్యం బచ్చుల శ్రీమూర్తుల సొంతం. గణపతి నవరాత్రుల సందర్భంగా వ్యాపారం పేరుతో బచ్చుల శ్రీమూర్తులు ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. బచ్చుల బాధితులు ఒక్కొక్కరుగా భయటకు రావడంతో గణేషుడి పేరుతో జరిగిన దందాలు వెలుగు చూస్తున్నాయి. తమ వద్ద నుండి లక్షల్లో డబ్బులు తీసుకొన్నాడని, వాటిని అడిగినందుకు దిక్కున్న చోట చెప్పుకోమంటున్నాడని గాజువాక పెదగంట్యాడలో ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఆళ్ళ సంతోషి అనే మహిళ బోరుల విలపించడమే కాకుండా అప్పులభాద తాళలేక రోడ్డున పడింది. తనకు న్యాయం చెయ్యాలంటూ ఎక్కని గడపలేదు, పిర్యాదు చేయని పోలీస్టేషన్ లేదు. చివరికి సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో కూడా తనకు న్యాయం చేసేందుకు తప్పించుకొంటున్నారని మహిళ వాపోయింది వివరాలు ఇలా ఉన్నాయి. గత 2017లో ఆగస్టు 25 తేదీనుండి సెప్టెంబర్ 16వ తేదీవరకూ గణపతి నవరాత్రులు నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా గాజువాకకు చెందిన తెదెపా నాయకుడు బచ్చల శ్రీమూర్తులు శ్రీశ్రీశ్రీ మహాగణపతి యువజన సంఘం పేరుతో గాజువాక షీలానగర్ పెట్రోలు బంక్ ఏరియాలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసాడు. ప్రజల సెంటిమెంటుకు ఆధాయవనరుగా మార్చుకునేందుకు రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావుతో పాటుగా స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తదితర నేతల పేర్లు చెప్పుకొంటూ ఉత్సవాలు నిర్వహించాడని బాధిత మహిళ సంతోషి తెలిపారు. గణపతి భారీ విగ్రహం ఏర్పాటు చేస్తున్న క్రమంలో తాము ఫోటో స్టుడియో నిర్వహిస్తున్నందున నిర్మాణంలో ఉన్న వినాయక విగ్రహాన్ని చూసి ఫోటోలు తీసుకునేందుకు విగ్రహం వద్దకెళ్ళడంతో అతనే మాకు ఎదురుపడి తమతో వ్యాపార లావాదేవిలపై చర్చించాడని ఆమె తెలిపింది. రోజులు 25 వేల రూపాయలు మిగులుతాయని నమ్మబలికి డిపాజిట్ రూపంలో బచ్చల తమను రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమెండ్ చేయడంతో తాము అంత ఇచ్చుకోలేమని బాదితురాలు తెలపడంతో కనీసం లక్షా యాభై వేలు ఇవ్వాలని తెలిపాడు. ముందుగా లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని, తరువాత పదివేలు, తరుపరి ఏడువేల రూపాయలు ఇవ్వడం జరిగందని బాధిత మహిళ సంతోషి తెలిపారు. డిపాజిట్ తిరిగి ఇచ్చేస్తామని తెలపడంతోనే తాము ఇంత మొత్తంలో సొమ్ము ఇవ్వడం జరిగిందని బాధితురాలు తెలిపారు. ఉత్సవాలు ముగిసినతరువాత డిపిజిట్ ఇవ్వమని అడగ్గా అదిటో ఇదిగో అంటూ కాలయాపన చేసాడని తీరా గట్టిగా అడగ్గా తాను ఇవ్వనని తెగేసి చెప్పడంతో న్యూపోర్టు పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని, తమ పరిధి కాదని గాజువాకలో పిర్యాదు చెయ్యాలని పోలీసులు తెలపడంతో గాజువాకలో పిర్యాదు చేయడం జరిగిందని, ఎన్నిరోజులైనా తనకు న్యాయం చేయనికారణంగా సిపికి పిర్యాదు చేయడం జరిగిందని, సిపి కార్యాలయం నుండి గాజువాక డిసిపి కార్యాలయానికి పిర్యాదు చేరిందని అప్పటి నుండి తన పిర్యాదును పట్టించుకోవడం లేదనితెలిపారు. తన చేతిలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, గంటా, అయ్యన్న, అచ్చెం నాయుడు, హోం మంత్రి చినరాజప్ప లాంటి నేతలు ఉన్నారని తనను ఎవ్వరూ ఏం చేయలేరని తమను బెదిరిస్తున్నాడని ఆమె తెలిపారు. తిరిగి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి తనపై పిర్యాదులు చేస్తున్నాడని బాధిత మహిళ తనకు న్యాయం చేయ్యాలని తెలిపారు. తన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేసి తాను బచ్చలకు అగ్రిమెంటు రాసినట్లు దొంగపత్రాలు సృష్టించి పోలీసులను బచ్చల శ్రీమూర్తులు తప్పుదోవ పట్టిస్తున్నాడనిఆమె తెలిపారు. తన సొమ్ములు తీసుకోవడమే కాకుండా తన సంతకాన్ని ఫోర్జరీ చేసినందుకు అతనిపై కేసునమోదు చెయ్యాలని మహిళ తెలిపారు. తాను పెట్టే సంతకం కాదని తెలిసినా గాజువాక పోలీసులు పట్టించుకోవడం లేదని ఆమె తెలిపారు. రాజకీయ నాయకుల అండతోనే బచ్చల శ్రీమూర్తులు తనను వేదిస్తున్నాడని తనకు న్యాయం చెయ్యాలని బాధిత మహిళ వేడుకొంటున్నారు.

డిఈసీ,ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విజయనగరం,న్యూస్‌లీడర్ బోదవ్యాధి నియంత్రణకు పంపిణీ చేస్తున్న డిఈసీ మాత్రలను అందరూ వినియోగించాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరం వద్ద వైద్య ఆరోగ్య శాఖాధికారులు డీఈసీ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మీకోసం కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు డీఈసీ మాత్రలు, అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

అందరికీ సొంతిళ్లు నా లక్ష్యం

ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్)ముఖ్య మంత్రి చే సీఐఐపార్ట్నర్ షిప్ సమ్మిట్ -2018 వేదికగా ఆవిర్భవించింది. ఇప్పటి వరకు రియల్ ఎస్టేట్ ,నిర్మాణ రంగాలలో ఉన్న పలు సంఘాలు అక్రెడా ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ దేవేలోపెర్స్ అసోషి యేషన్ ఏపీ, వైజాగ్ అపార్ట్‌మెంట్ బిల్డర్స్ అసోషియేషన్, ఆంధ్ర ప్రదేశ్ కాపిటల్ రీజియన్ బిల్డర్ అసోషియేషన్ సంఘాలు సీఎం చంద్రబాబునాయుడును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సీఎం మాట్లా డుతూ ప్రైవేట్ పరంగా సామాన్య మానవుని గృహ అవసరాలను తీర్చడానికి ఈ అసోషియేషన్‌లు పాటు



లోగో ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

పడాలని సీఎం కోరారు అందరికి గృహం అనే నినాదంతో పని చేస్తున్న ముఖ్య మంత్రి ఆశయాల మేరకు నరెడ్కోసంస్థ ద్వారా ప్రభుత్వానికి తమదైన సహకారం అందిస్తామని సంఘ సభ్యులు తెలిపారు . రేరా చట్టం , నూతన జీఎస్టీ విధానం, స్టీల్ సిమెంట్ ధరలు పెరుగుదల ఆన్ లైన్ విధానంలో అనుమతులు నేపథ్యంలో ఎదుర్కుంటున్న సమస్యలను సీఎం ముందు ఉంచారునరెడ్కో రాష్ట్ర శాఖ అధ్యక్షులు హరిబాబు, ప్రెసిడెంట్ ఎలక్ట్ ఇండియా చలపతి రావు నార్త్ జోన్ ప్రెసిడెంట్ శ్రీ నగేష్ ,కార్య దర్శి వెంకన్నచౌదరి , రాష్ట్రఉపాధ్యక్షులు గద్దె చక్రధర్ రాష్ట్ర వ్యాప్త సభ్యులు, తాళ్ళూరి శివాజీ , పేరం హరిబాబు , పట్టాభిరామ్, గద్దె రాజలింగ్, తిరుపతిరావు , దుర్గాప్రసాద్ ,నరసింహ రాజు ,సుబ్బారావు , .రమేష్ బాబు , దావా రమేష్ , గొట్టిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

జైరాం రమేష్ ప్రకటన హాస్యాస్పదం

ఎంపీ కంభంపాటి హరిబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 5ఏళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ ప్రకటించడం హాస్యాస్పదంగా వుందని ఎంపీ హరిబాబు వ్యాఖ్యానించారు అధికారంలో వున్నపుడు సంతకం పెట్టకుండా మళ్ళా అధికారంలోకి వస్తే సంతకం పెడతాను అనటం హాస్యాస్పదం. రాజధాని నిర్మాణ బాధ్యతను కూడా కేంద్రమే తీసుకుం టుందని చెప్తున్న కాంగ్రెస్ జార్ఖాండ్ , ఉత్తారాంచల్‌లో రాజధాని నిర్మాణానికి ఎందుకు సహకరించ లేదు, ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు విభజన నాటికి ఛత్తీస్ఘఢ్ లో వాళ్ళ ప్రభుత్వమే వుంది. ఉత్తరాంచల్ , జార్ఖాండ్లో కూడా, వారే అధికారంలో



ఉన్నారు అయినా అక్కడ రాజధాని నిర్మాణం పూర్తికాలేదు. లేఖలు రాయ టం ప్రకటనలు చేయటం, రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టటం, అన్నిటికన్నా సులభ మయిన పని కాంగ్రెస్ నాయకులు, వారి మిత్రులు అదేపని చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 3 లక్షల కోట్ల విలువ కలిగే వివిధ పథకాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందిని ఇంకా చేస్తుందని ఆయన చెప్పారు. ఇంత కాలం ప్రభుత్వంలో ఉండి, కాంగ్రెస్ నాయకులు తామేమీ చేయకుండా ఇప్పుడిలా మాట్లాడటం వాళ్ళకు అలవాటేనని ఆయన విమర్శించారు.

ప్రత్యేక హోదా కోరుతూ ర్యాలీ



ర్యాలీ చేస్తున్న స్థానిక వైసీపీ నేతలు

టెక్కలి, న్యూస్‌లీడర్ :స్థానిక టెక్కలిలో రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీ ప్రత్యేక హెూదా తో పాటు అన్నీ హామీలు సత్వరం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ కేంద్ర మంత్రి క్యాంపు కార్యా లయం నుంచి ర్యాలీగా వెళ్లి టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దోల.జగన్ , పలు విభాగాల అధ్యక్షులు ,ధవళ కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు

దివ్యాంగులకు సాఫ్ట్‌స్కిల్స్ ఉపయుక్తం

రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దివ్యాంగ విద్యార్థులు సాఫ్ట్‌స్కిల్స్‌ను అభ్యసించడం వలన తమ ఉపాధి అవకాశాలను విస్తృతం చేసుకోగలరని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు అన్నారు. ఏయూ దివ్యాంగ విద్యార్థుల కేంద్రంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్ర విశ్వ వి ద్యాలయం సాఫ్ట్‌స్కిల్స్‌కు అధిక ప్రాధాన్యం



సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు

ఇస్తున్నాయన్నారు. విద్యార్థు లకు నిరంతరంగా సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో వెయ్యిమందికి పైగా విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్‌లో శిక్షణ అందించిన చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌ను అభినందించారు.శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కేంద్రం చైర్మ న్ ఆచార్య టి.సుబ్బారాయుడు, కన్వీ నర్ ఆచార్య టి.షైరాగి రెడ్డి డాక్టర్ కె.సీతా మాణిక్యం, చల్లా కృ ష్ణవీర్ అభిషేక్, డాక్టర్ కె.శాంతి, చైతన్య ప్రసంగించారు.

మొగిలిపురంలో మైక్యూర్ ఉచిత వైద్య సేవలు



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న సినీనటి రమ్య

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మొగిలిపురం గ్రామంలో రామాలయం దగ్గర మైక్యూర్ హాస్పిటల్ వారు రమ్య హృదయాలయ ఫౌండేషన్ వారితో ఉచిత గైనిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి పాల్గొన్న రమ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు, మైక్యూర్ హాస్పిటల్ మొగిలిపురం గ్రామంలో సౌజన్యంతో నిర్వహించిన ఉచిత గైనిక్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రముఖ సినీనటి, రమ్య హృదయాలయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రమ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సోని వైద్య బృందం 175 మందికి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికీ ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో మొగిలిపురం గ్రామం మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు. మైక్యూర్ వైద్యబృందం ప్రజలకి జనరల్ మెడిసిన్, స్త్రీలకు, పిల్లల వ్యాధులు,షుగర్, బీపీ, పొదువు బరువు పరీక్షలు నిర్వహించారు.

గిట్టుబాటు ధరలేక మిర్చి రైతు విలవిల



దీపుర్లపాడు గ్రామంలో మిరపకాయలు ఎండవేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ జిల్లాలో కోటబొమ్మాళి మండలం మిర్చి పంటకు ప్రసిద్ధి చెందింది. మండలంలో సుమారు 2వేలు ఎకరాల్లో రైతులు మిర్చిపంటను సాగుచేశారు. గత నాలుగైదేళ్లుగా మిర్చి రైతులు నష్టాలపాలు కావడంతో రానూరానూ ఈ ప్రాంతంలో పంట వేసేందుకు ఉత్సాహం చూపకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గిపోతోంది. గతంలో ఈ ప్రాంతంలో సుమారు 8వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగుచేసేవారు. నేడు పావు వాటకు పైగా తగ్గిపోయింది. సంప్రదాయ సాగుకు భిన్నంగా మెట్ట ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు రూ. లక్షలు పెట్టుబడిగా పెట్టి వాణిజ్య పంటల సాగును చేస్తున్నా వారికి కాలం కలసి రావడం లేదు. మెట్ట ప్రాంతంలో మిరప సాగు చేసిన రైతులకు నష్టాలే మిగిలాయి. మిర్చి ధరలు అమాంతంగా పడిపోయాయి. గిట్టుబాటు ధరలు కూడా లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు

ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధన కోసం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రఘువీరారెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 19 నుండి 28 వరకు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమం విజయనగరం రెవెన్యూ డివిజన్ పరిధిలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ 2014 ఫిబ్రవరి 20న యుపిఎ ప్రభుత్వం, సోనియాగాంధీ నాయకత్వంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షత తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014నున, 2014 మార్చి1న ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన కేబినెట్ నోట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతి హెూదాను ఐదు సంవత్సరాలు కాలపరిమితితో 5 లక్షల కోట్ల రాయితీలను కలిపిస్తూ ప్రణాళిక సంఘానికి పంపి తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుతం కేంద్రంలోని ఎన్‌డిఎ, బిజెపి ప్రధానమంత్రి నరేంద్రమోది, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వం ఐదు కోట్ల ఆంధ్రులను ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014ను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. గడచిన నాలుగు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రఘువీరారెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతి హెూదా కోసం కోటి సంతకాలు సేకరణ, ఎస్ఎంఎస్, మట్టి సత్యగ్రహం, పోలీసు స్టేషన్‌లో ప్రధాన



సమావేశంలో మట్లాడుతున్న యడ్ల ఆదిరాజు

మంత్రి నరేంద్రమోది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వెంకయ్యనాయుడులపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 19 నుంచి 28 వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా మార్చి 2న జాతీయ రహదారుల దిగ్బంధనం, మార్చి 6,7,8 తేదీల్లో ఛలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగ భానుమూర్తి, దోల శ్రీనివాసరావు, సానమనేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుళాయి ఏర్పాటు చేయండి



వినతి పత్రం అందిస్తున్న వైకాపా నాయకులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలంలో గల పెద్దబమ్మిడి పంచాయతీ పరిధి నిమ్మాడ జంక్షన్‌లో టి. వెంకటరమణ, తదితరులు ఇండ్లముందు మంచినీటి కుళాయిలు వేయాలని కోరుతూ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఎస్. హేమసుందరరాజు అద్వర్యంలో పీఆర్ అదికారులకు కోరారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్‌సెల్‌లో సూపరెండెంట్ కె. మంగరాజుకి వినతి ప్రతం అందజేశారు. పంచాయతీ ఇంటి పన్ను, మంచినీటి పన్ను చెల్లిస్తున్నప్పటికీ సంబందిత అధికారులు కుళాయిలు ఏర్పాటు చేయటంలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారని పేర్కొన్నారు. వీరితో పాటు అన్నెపు రామారావు, డి. సింహాచలం, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

మండలంలో దళిత తేజం గ్రామ సభలు

వేపాడ, న్యూస్‌లీడర్ మండలంలో గల కరకవలస, దామలాపల్లి, దబ్బిరాజుపేట గ్రామాలలో జరిగిన దళితతేజం గ్రామసభలలో స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితుల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, దళితులు విద్యాభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి లక్ష్మి, మండల టిడిపి ఉపాధ్యక్షులు పి.రమణ, టిడిపి నాయకులు గుమ్మడి భారతి, ఎస్.బంగారునాయుడు, సిరికి రమణ, సర్పంచ్‌లు కుంచి భారతమ్మ, దుల్ల సత్యవమ్మలు పాల్గొన్నారు.

వేదపాఠశాలను వేధిస్తున్న బాలారిష్టాలు

విజయనగరం. న్యూస్‌లీడర్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో విజయనగరంలో ఏర్పాటు చేసిన వేదపాఠశాల బాలారిష్టాలతో కొట్టుమిట్టాడుతోంది. అన్నీ వున్నా అల్లుని నోట్లో శని చందంగా ఈ వేదపాఠశాల పరిస్థితి తయారైంది. స్థలం కేటాయించారు. నిధులు వెచ్చించారు. విశేషం ఏమిటంటే భవనం కూడా సిద్ధమైంది. కానీ ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. విచిత్రం ఏమిటంటే భవన నిర్మాణానికి అనుమతి లేదు. సాక్షత్తు కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షిగా ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో ఎప్పుడు ఏంజరుగుతుందోనని ఆ పాఠశాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.

గోవిందా.. గోవిందా..!

నిజమే. విజయనగరంలో ఏర్పాటు చేసిన టిటిడి వేదపాఠశాల పరిస్థితి ప్రస్తుతం అలాగే వుంది. ఈ వేదపాఠశాలకు ఘనచరిత్రే ఉంది. విజయనగరంలో వేదపాఠశాలను ఏర్పాటు చేయాలని తిరుమలతిరుపతి దేవస్థానం భావించింది. ఎక్కడ ప్రారంభించాలి అన్న మీమాంస వచ్చినప్పుడు తలవనితలంపుగా విజయనగరానికి సమీపంలో దాకలిపేట గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రామనారాయణం ప్రాజెక్టు నిర్వాహకులు ముందుకు వచ్చారు. తమ ప్రాజెక్టులోనే అవకాశం కల్పించారు. రామనారాయణం ప్రాజెక్టు పరిధిలోని ఒక భవనాన్ని వేదపాఠశాలలో అభ్యాసన చేసేవారికి భోజన వసతి సౌకర్యాన్ని కల్పించారు. రామనారాయణంలోని కొన్ని గదులను పాఠశాలకు కేటాయించారు. అప్పటి నుంచి రామనారాయణంలోనే వేదపాఠశాల కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ వేదపాఠశాలలో సామవేదానికి చెందిన మూడుశాఖలలో అభ్యాసన బోధిస్తున్నారు. ఒక్కొక్కశాఖకు ఇరువురు వేదపండితులు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. సామవేదాన్ని నేర్చుకొనేందుకు 50 మంది అభ్యాసకులు చేరారు. శ్రీవేంకటేశ్వర వేదపాఠశాల పేరున కొనసాగుతున్న ఈ పాఠశాలలో కేవలం బ్రాహ్మణులకు మాత్రమే అవకాశం ఉంది. ఈ వేదపాఠశాలలో అధ్యయనం పూర్తయిన తరువాత వారికి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని దేవాలయాల్లో శాశ్వత అర్చకత్వాన్ని అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుతానికి మాత్రం ఎవరూ ఏమీ మాట్లాడడం లేదు. వేదపాఠశాల బోధన అంతా రామనారాయణంలోనే జరుగుతోంది. అదే రామనారాయణం అధ్వర్యంలోనే భోజన వసతి సౌకర్యం కూడా కొనసాగుతోంది. లక్షలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించిన దానిని వినియోగించుకోలేని దుస్థితిలో ఉన్నారు. సాంకేతికంగా ఈ సమస్యలు చివరికి ఎలాంటి కష్టాన్ని తెచ్చిపెడతాయోనని పాఠశాల నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మిగిలిన అన్ని విషయాల్లోనూ నిబంధనల గురించి మాట్లాడే టిటిడి అధికారులు ఈ విషయంలో ఎందుకు తప్పటడుగు వేసారో కలియుగదైవం ఆ వేంకటేశ్వరస్వామికైనా సమాధానం చెప్పుకోవాలి

హాకీ క్రీడాకారుడు సురేష్‌కుమార్ మృతి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖపట్నం జిల్లా హాకీ టీమ్‌కు ఎన్నో ఏళ్లగా సేవలం దిస్తున్నక్రీడాకారుడు కె.సురేష్‌కుమార్ (35) మృతి చెందారు. ఇతని మృతికి పలు క్రీడా సంస్థలు, విశాఖ హాకీ క్రీడా సంఘం సభ్యులు తీవ్ర సంతా పం తెలిపారు. విశాఖ ఇతను విశాఖపట్నం పోలీస్ డిపార్టు మెంటులో పనిచేసారు.



సినీ నటి శ్రీదేవికి ఘన నివాళి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : అతిలోక సుందరి శ్రీదేవి మరణవార్త విన్న పల్లెల్లో మహిళలు, యువత ఆమె నటించిన సినిమాలు గుర్తుచేసుకొని కన్నీళ్లు పెడుతున్నాయని కొత్తమ్మతల్లి నాటక కళాసమితి ప్రతినిధులు పూజారి లక్ష్మణరావ అన్నారు. పల్లెల్లో ప్రజలు శ్రీదేవి నటించిన సినిమాలను గుర్తు చేసుకుని బాధపడుతున్నారని ఆయన అన్నారు ఇంతటి అద్భుతమైన నటి శ్రీదేవి మృతిచెందటం పట్ల కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి నాటక కళా సమితి ప్రతినిధులు పూజారి లక్ష్మణరావు, నౌపాడ హరిప్రభాకర్, ఎం.మోహ నరావు, ఎల్, కరుణాకర్, ఎస్. కరుణ్‌కుమార్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న భోజన నిర్వాహకులు

విజయనగరం, న్యూస్‌లీడర్ :జీతాలు చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పతక నిర్వాహకులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. గత కొన్ని నెలల నుంచి జీతాలు చెల్లించలేదని వారు ఆరోపించారు. బకాయి పడ్డ రూ..20 కోట్లు వెంటనే చెల్లించాలని వాళ్లు డిమాండ్ చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు వారిని చెదరగొట్టేందుకు యత్నించారు. దీంతో పోలీసులతో ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. నిర్వాహకుల ఆందోళనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

క్రీడా స్థలాలు పరిశుభ్రంగా ఉంచాలి

మేనేజింగ్ డైరెక్టర్ బంగార్రాజు

విజయనగరం : క్రీడా స్థలాలు పరిశుభ్రంగా, క్రీడలకు అనుగుణంగా తయారుచేసి ఉంచాలని రాష్ట్ర క్రీడల అభివృద్ధి శాఖ మేనేజింగ్ డైరెక్టర్ బంగార్రాజు అన్నారు. సోమవారం క్రీడల అభివృద్ధిశాఖ ద్వారా జిల్లాలో



క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న బంగార్రాజు

నిర్మిస్తున్న క్రీడా స్థలాలను పరిశీలించడానికి వచ్చిన ఎండి గుణుపూరుపేట స్థలాన్ని పరిశీలించారు.

యువభవన్‌ను సందర్శించిన ఎండి

యూత్ అడ్వాన్స్‌మెంట్ శాఖ విజయనగరం కనపాకలో నిర్మిస్తున్న యువభవన్ నిర్మాణం పనులను పర్యవేక్షించారు. యువభవన్ స్థలం చదునుచేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మంచి కాంట్రాక్టరుకు పనులు అప్పగించి భవనం డిజైన్ చక్కగా వచ్చేలా చూడాలన్నారు. భవన డిజైన్‌ల ప్రతిని ప్రధాన కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విజ్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం.సత్యనారాయణ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం గోదాము కాల్చివేత



టెక్కలి,న్యూస్‌లీడర్ :టెక్కలి మండలం పంచాయతీ బాగవన్‌పురం గ్రామంలో పొన్నాడా రాజారావు ధాన్యం గోడమ్,వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు, కాల్చి వేశారు అక్కడ ఉన్న వారు విషయం తెలుసుకుని అగ్నిమాపక ఫోన్ చేశారు వారు వెంటనే వచ్చి మంటలు అరిపారు,సుమారు రూ.10లక్షల నష్టం వాటిల్లిందని అంచనా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,విషయం తెలిసిన వెంటనే పలువురు నాయకులు పరామర్శించారు.

మొకర అప్పారావు ఆశయాలు యువతకు ఆదర్శం



నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

విజయనగరం : భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ)ని నిర్మాణంలో ఎనలేని కృషి చేసిన కామ్రేడ్ మొకర అప్పారావు 31వ వర్ధంతి విజయనగరం నియో జకవర్గ సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా స్థానిక బలిజివీధి జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బుగత సూరి బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ మొకర అప్పారావు ఇచ్చిన స్ఫూర్తితో మేమంతా తయారయ్యామని, ఆయన కార్మికవర్గంలో స్థానిక పిడబ్ల్యు మార్కెట్ యూనియన్ నాయకులుగా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులుగా పనిచేసి కార్మిక వర్గానికి బీపాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాయి రమణమ్మ, మార్పునగర్‌శాఖ కార్యదర్శి అప్పురబోతు జగన్నాధం, బల్లివీధి శాఖ కార్యదర్శి పొందూరు అప్పలరాజు, పొందూరు రాంబాబు, వద్దాది కొం డలరావు కార్మికులు, పార్టీ సభ్యులు నర్సయ్యమ్మ, కంచెమ్మ, ఎర్రయ్య, పావని తదితరులు పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా సీతారాముల కల్యాణం

విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రా మయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాముల కళ్యాణం అంగరం గవైభవంగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 7 గంటలకు స్నపనము, అభిషేకం నిర్వహించారు. అనంతరం 10 గంటలకు వేద పండితులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, సీరజపల్లిదంపతులు, చం ద్రకళ, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

సౌదీ మహిళలు.. ఇక సైన్యంలో..



మనామా:
సౌదీ అరేబియా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. చరిత్రలో తొలిసారి సౌదీ అరేబియాలోని మహిళలు సైన్యంలో చేరేందుకు అవకాశం కల్పిస్తోంది. మహిళలపై పలు ఆంక్షలు విధించే సౌదీ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సైన్యంలో చేరాలని ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం గత వారం ప్రకటన చేసింది. గురువారం (మార్చి 1వ తేదీ) దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

సైన్యంలో చేరాలనుకునే మహిళలకు కచ్చితంగా సౌదీ పౌరసత్వం ఉండాలని, సౌదీలో పెరిగి ఉండాలని, హైస్కూల్ లేదా దానితో సమానమైన చదువు కలిగి ఉండాలని నిబంధనలు విధించింది. అభ్యర్థి వయసు 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలని, కనీసం 155సెంటీమీటర్ల పొడవు ఉండాలని, దానికి తగిన బరువు ఉండాలని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. పరీక్ష పాసైన తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూ, మెడికల్ పరీక్షలు ఉంటాయని తెలిపింది. అలాగే అభ్యర్థి సౌదీయేతర వ్యక్తిని వివాహం చేసుకుని ఉండకూడదని కూడా నిబంధన విధించారు. ఎంపికైన మహిళలను రియాద్, మక్కా, మదీనా, ఖాసీమ్, అస్సెర్, అల్ బహా, ఈస్టర్న్ ప్రావిన్స్‌లలో నియమిస్తామని పబ్లిక్ సెక్యూరిటీ జనరల్ డైరెక్టరేట్ వెల్లడించారు.

హైదరాబాద్ పాతబస్తీలో నిర్బంధ తనిఖీలు



హైదరాబాద్:
హోలీ, శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ పాతబస్తీలోని పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. దక్షిణ మండల డీసీపీ సత్యనారాయణ ఆధ్వర్యంలో 250 మంది పోలీసులు బృందాలుగా ఏర్పడి ఇంటింటినీ తనిఖీ చేశారు. సంతోష్ నగర్, లాల్ దర్వాజ, మొగల్ పురా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు అనుమానితులను ప్రశ్నించారు. గుర్తింపు పత్రాలు సమర్పించని 56మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 30మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుర్తింపు పత్రాలు లేని 150 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గ్యాస్ నింపే కేంద్రాన్ని సీజ్ చేశారు. అధిక వడ్డీలకు వ్యాపారం నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి అనేక తనఖా పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఒక తాంత్రికుడిని కూడా అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

టైటిల్ గెలిచిన కొద్ది నిమిషాల్లోనే..



డాన్కాస్టర్:
బ్రిటీష్ బాక్సర్ స్కాట్ వెస్టార్ హెవీ వెయిట్ బాక్సింగ్ టైటిల్ గెలిచిన కొద్ది నిమిషాల్లోనే తుది శ్వాస విడవడం తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం జరిగిన ఇంగ్లిష్ టైటిల్ ఫైట్లో వెస్టార్.. ప్రత్యర్థి డెక్ స్పెల్మన్పై విజయం సాధించిన తర్వాత సంబరాల్లో మునిగిపోయాడు. అదే క్రమంలో పోస్ట్ మ్యాచ్ ఇంటర్వ్యూ ఇవ్వడానికి వెళ్లిన వెస్టార్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తొలుత కొద్దిపాటి గుండె నొప్పితో బాధపడిన వెస్టార్ ఉన్నపళంగా నేలపై చతికిలబడిపోవడంతో కలకలం రేగింది. ముందుగా అక్కడున్న వైద్యులు అతనికి వైద్యం చేసి తర్వాత ఆస్పత్రికి తరలించారు. అయినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. వెస్టార్ టైటిల్ గెలిచినా.. జీవితంలో ఓడిపోవడంతో బాక్సింగ్ ప్రపంచం షాక్కు గురైంది. అతను 10 ప్రొఫెషనల్ ఫైట్లలో తలపడిన వెస్టార్ 7 విజయాల్ని సాధించాడు.

పిచ్చికుక్కల దాడిలో బాలుడు మృతి



జలిజిపేట:
విజయనగరం జిల్లా జలిజిపేట మండలంలోని హంపావల్లి గ్రామానికి చెందిన రాగాల జశ్వంత్(8) పిచ్చికుక్కల దాడిలో మృతి చెందాడు. మంగళవారం ఉదయం తల్లిదండ్రులతో కలిసి పొలానికి వెళ్లి తిరిగొస్తూ దేశతల్లి ఆలయం వద్ద కూర్చుని ఉన్న జశ్వంత్పై పిచ్చికుక్కలు దాడికి పాల్పడ్డాయి. తల, మెడ, శరీర భాగాల్లో విచక్షణా రహితంగా గాయపరిచాయి. విషయం తెలుసుకున్న బంధువులు వెంటనే అక్కడికి చేరుకునిజశ్వంత్ను 108 వాహనంలో జలిజిపేట పీహెచ్సీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. జశ్వంత్ హంపావల్లి ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సీఎం కేసీఆర్‌కు తప్పిన ప్రమాదం..!

హెలికాప్టర్‌లోని విహెచ్ఎఫ్ కిట్ నుంచి బయటకొచ్చిన పొగ



ఆదిలాబాద్:
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రమాదం తప్పింది. ఆదిలాబాద్ పర్యటనకు ఆయన బయలుదేరిన హెలికాప్టర్‌లోని ఓ విహెచ్ఎఫ్ కమ్యూనికేషన్ సెట్ ఉన్న బ్యాగు నుంచి ఉదయం 10.30 గంటల ప్రాంతంలో పొగ రావడం గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ బ్యాగును చాకచక్యంగా బయట పడేశారు. ఈ ఘటనపై ఆయన కుమారుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో స్పందించారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయాన్ని తాను ఫోన్‌లో సంప్రదించానని, సీఎంకి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆయన చెప్పారు. సీఎం తన ఆదిలాబాద్ పర్యటనను కొనసాగిస్తారని కేటీఆర్ తెలిపారు.

చిరుత పిల్లను దత్తత తీసుకున్న క్రికెటర్



ఢిల్లీ:
ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ చిరుత పిల్లను దత్తత తీసుకున్నాడు. భారత్‌లోని రాయ్‌పూర్ వచ్చిన పీటర్సన్ అటవీ అధికారులను కలిశాడు. చిరుత పిల్లను దత్తత తీసుకో బోతున్నట్లు పీటర్సన్ గత వారమే తెలిపాడు. 'రాయ్‌పూర్‌లో ఓ బుల్లి చిరుతను దత్తత తీసుకోబోతున్నాను. కొద్ది వారాల క్రితమే ఈ అవకాశం నాకు దక్కింది. భారత్‌లో ఒక్క జనవరిలోనే సుమారు 40 చిరుతలు చనిపోయినట్లు చదివాను. ఇందులో ఎక్కువ శాతం వేటగాళ్ల చేతుల్లో ప్రాణాలు కోల్పోయాయి. అప్పుడే నేను ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాను' అని గత వారం పీటర్సన్ తన ఇన్‌స్టాగ్రాంలో పేర్కొన్నాడు.

తాజాగా భారత్ వచ్చిన పీటర్సన్ తన మాటను నిలబెట్టుకున్నాడు. చిరుత పిల్లను దత్తత తీసుకున్నాడు. ఈ మేరకు పీటర్సన్ 'చాలా సంతోషంగా ఉంది. ఈ చిన్న చిరుత ఎంత అందంగా ఉందో' అని పేర్కొన్నాడు. అంతేకాదండోయ్ చిరుత పిల్లకు పాలు తాగించే ఓ వీడియోను అభిమానులతో పంచుకు న్నాడు. అనంతరం పీటర్సన్ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్ సింగ్, బాలీవుడ్ కథానాయకుడు అభిషేక్ బచ్చన్‌ను కలిశాడు. ఈ ఫొటోలను పీటర్సన్ పంచు కున్నాడు.

పరీక్షకు వెళ్తుంటే ప్రాణం పోయింది

(మొదటి పేజీ తరువాయి)

ముంజేటి పోతురాజు (34) అదే మండలానికి చెందిన దుంగల సూకరాజు ఇరువురు పెందుర్తి మండలం చినముసిడివాడలో ఐఓఎన్ డిజిటల్ జోన్‌లో టీచర్స్ ఎలిజిబిలిటీ పరీక్ష రాసేందుకు మంగళవారం ఉదయం బైకుపై పరీక్షా కేంద్రానికి బయలుదేరగా సబ్బవరం మండలం చిన్నయ్యపాలెం బొర్రమ్మ గెడ్డ వద్దకు వచ్చేసరికి పెందుర్తి నుంచి సబ్బవరం వైపు వస్తున్న ఐచర్ వ్యాన్ ఎదురుగా వస్తున్న వీరి బైకును ఢీకొనడంతో రోడ్డుపై ఇరువురు పడిపోగా వెనుకన కూర్చొన్న ముంజేటి పోతురాజు మీద నుంచి వ్యాన్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సూకరాజుకు స్వల్పగాయా లయ్యాయి. వీరిరువురు మాకవరపాలెం మండలంలోని అంద్రాక్ అల్యూమినియం కంపెనీలో ప్రోసెస్ టెక్నీషియన్లగా పనిచేస్తున్నారు. ఎస్ఐ ఎస్.ప్రభాకరరెడ్డి వ్యాన్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఆసుపత్రికి తరలించామన్నారు.

'నారాయణ' విద్యార్థులకు తప్పని తిప్పలు

(మొదటి పేజీ తరువాయి)

గోడు పట్టదని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల అవసరాలకు తగిన ఏర్పాట్లు చేయడంలో నారాయణ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని, విద్యార్థుల సమస్యలను అనేక సందర్భాల్లో యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం ఉండడంలేదని చెబుతున్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు సంబంధించి సరైన సమాచారం కూడా ఇవ్వడంలేదని, దీంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని అంటున్నారు. ఈ నెల 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికోసం హాల్‌టికెట్లను విద్యార్థులకు అందజేశారు. అయితే వాటిమీద ఉన్న ప్రకారం పరీక్షా కేంద్రాలను గుర్తించలేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ప్రశాంతగా ఉండడం చాలా అవసరం. కాని నారాయణ సంస్థల పుణ్యమా అని వారికి ప్రశాంతత సంగతి అటుంచి పరీక్షా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలియక టెన్షన్ కు గురవుతున్నారు. నారాయణ కళాశాల నగరంలో ద్వారకానగర్‌లో ఉండగా, అల్లిపురంలో ఉన్న తమ అనుబంధ కళాశాలని పరీక్షా కేంద్రంగా కేటాయించడం జరిగింది. దీంతో హాల్‌టికెట్‌పై పరీక్షా కేంద్రం అల్లిపురం చిరునామాతో కనిపిస్తోంది. తీరా విద్యార్థులు అల్లిపురం వెళ్ళి చూస్తే అక్కడ సెంటర్ కనిపించకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి సందర్భాల్లో యాజమాన్యం విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో, అక్కడికి ఎలా చేరుకోవాలో వివరించాల్సి ఉంది. అవసరాన్ని బట్టి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి సమాచారం అందజేయాలి. సాధారణంగా విద్యార్థులు పరీక్షకు ఒకటి రెండు రోజుల ముందే ఎగ్జామ్ సెంటర్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకునేందుకు అక్కడకు వెళతారు. అదే విధంగా ఇప్పుడు కూడా హాల్ టికెట్‌పై ఉన్న చిరునామాకు వెళితే అక్కడ పరీక్షా కేంద్రం కనపడక పోవడంతో ఆందోళనకు గురౌతున్నారు. తెల్లవారితే పరీక్షలు మొదలవుతాయనగా విద్యార్థులకు ఈ టెన్షన్ ఏమిటని తల్లిదండ్రులు నారాయణ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ఉండేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాల్సింది పోయి ఈ విధంగా టెన్షన్‌కు గురిచేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సిన విద్యార్థులకు పరీక్షల పాట్లు తప్పటం లేదు. నారాయణ కళాశాల నిర్వాహకంతో పరీక్షా కేంద్రాలు తెలుసుకునేందుకు వచ్చే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సైతం ఇబ్బందులు తప్పటం లేదు. నారాయణ కళాశాల ద్వారకానగర్‌లో ఉంది. వాటి అనుబంధ సంస్థ అల్లిపురంలో ఉన్నట్టు విద్యార్థులకు సమాచారం ఇచ్చారు. వాటిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే అక్కడికి వెళ్లిన విద్యార్థులకు సెంటర్ ఎక్కడ ఉందో తెలియక ఇబ్బందులు పడ్డారు. మరో రోజుల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎక్కడ సెంటర్ ఉందో తెలియక అవస్థలు పడుతున్నారు. పరీక్షా కేంద్రం కోసం తెలియక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. వారితో పాటు వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందంటూ కలత చెందుతున్నారు. కళాశాల యాజమాన్యం సరైన విధంగా నియమాలు పాటించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు భవిష్యత్ ఏమిటని మదన పడుతున్నారు.

మరో రూ.1300 కోట్ల స్కాం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం రాత్రి ముంబై స్టాక్ ఎక్స్చేంజ్ వెల్లడించింది. నీరవ్ మోదీ, మేహుల్ చోక్సీలు కలిసి 204 డాలర్ల విలువైన అనధికారిక లావాదేవీలు నిర్వహించినట్టు తేలిదంటూ అంతకుముందు స్టాక్ ఎక్స్చేంజ్‌కు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పీఎన్‌బీ పేర్కొంది. బ్యాంకు కుంభకోణం వెలుగు చూడడంతో విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీని భారత్‌కు రప్పించేందుకు సీబీఐ చర్యలను వేగవంతం చేసింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఆయనకున్న ఆస్తుల ను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమవుతోంది. బ్యాంకు గత రాత్రి బీఎస్ఈ ఫైలింగ్‌లో దాదాపు రూ.13వేల కోట్లకు పైగా మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు పేర్కొంది. దీంతో ఈరోజు ట్రేడింగ్‌లో బ్యాంకు షేర్లు భారీగా పడిపోయాయి. బీఎస్ఈలో ఉదయం రూ.107.80 వద్ద ప్రారంభమైన షేరు విలువ 8.75శాతం పడిపోయి రూ.102.10 వద్ద ట్రేడవుతోంది. ఇది దాదాపు 52వారాల కనిష్ఠం. అలాగే ఎన్ఎస్ఈలోనూ నష్టాలు కొనసాగాయి. ఉదయం షేరు విలువ రూ.106.80 వద్ద ప్రారంభమై 8.82శాతం పడిపోయింది. ఇక్కడ కూడా 52వారాల కనిష్ఠమైన రూ.102 వద్ద కొనసాగుతోంది. ఫిబ్రవరి 14న ముంబాయిలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్రాంచిలో భారీ కుంభకోణం బయటపడిన సంగతి తెలిసిందే.

దర్యాప్తు చేయడానికి బ్యాంకు అధికారులు కావలెను : సీబీఐ కొత్త వ్యూహం

బ్యాంకు స్కాములను ఛేదించడానికి బ్యాంకు అధికారుల్నే ఉపోగించుకోవాలని సీబీఐ యోచిస్తోంది. బ్యాంకు అధికారులైతే బ్యాంకుల్లో ఉండే లొసుగుల్ని ఇట్టే పట్టేస్తారని సీబీఐ ఉద్దేశం. అందుకే కనీసం 25 మంది బ్యాంకు అధికారుల్ని ఉపయోగించుకోవాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో వెలుగుచూస్తున్న ఆర్థిక నేరాలు, కుంభకోణాల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. కోట్లలో కుంభకోణాలు జరుగుతుండడంతో సీబీఐకి వీటిని ఛేదించడానికి సీబీఐకి పెద్ద సంఖ్యలో అధి కారుల అవసరం ఏర్పడుతోంది. ఇటువంటి వాటికి ఆర్థిక నేరాల పరిశోధనలో అనుభవం ఉన్న వారైతే దర్యాప్తు వేగవం తంగా జరుగుతుంది. ముఖ్యంగా వాణిజ్య బ్యాంకుల్లో నిఘా విభాగంలో పనిచేసిన వారైతే దర్యాప్తునకు అను వుగా ఉంటుందని సీబీఐ భావిస్తోంది. వీటిని దృష్టిలో ఉంచుకొని సీబీఐ ఇటీవల ఓ నిర్ణయం తీసుకుంది. పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో నిఘా దర్యాప్తు, ఆడిట్ విభాగాల్లో విధులు నిర్వహించి ఎటువంటి వివాదాలు లేనటువంటి అధికారులను దర్యాప్తు ఇన్‌స్పెక్టర్లుగా నియమించేం దుకు సీబీఐ యోచిస్తోంది. వాణిజ్య బ్యాంకుల్లో జరు గుతున్న మోసాలు, ఆర్థిక నేరాలు, కుంభకోణాల దర్యా ప్తు కోసం వారి సేవలను తీసుకోవాలని సీబీఐ ఉద్దేశ్యం. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా వివిధ వాణిజ్య బ్యాంకు ల్లో వెలుగుచూస్తున్న కుంభకోణాలు, ఆర్థిక నేరాల నేపథ్యం లో సీబీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సీబీఐ ఉన్నతాధికారి ఒకరు వివిధ బ్యాంకులకు ఈ మేరకు లేఖలు రాసినట్టు సమాచారం. ఆయా బ్యాంకుల్లో చక్కని సర్వీసు రికార్డు ఉన్న అధికారులను సీబీఐ ఇన్‌స్పెక్ట ర్లుగా నియమిస్తామని లేఖలో పేర్కొన్నారు. ఆసక్తి గల అధికారులను నేరుగా మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ విధంగా ఎంపికైన అధికారుల కు కుంభకోణాలను, ఆర్థిక నేరాలకు సంబంధించి దర్యా ప్తు ఏ విధంగా చేపట్టాలో అనే అంశాలపై శిక్షణ కూడా ఇవ్వనున్నారు. తద్వారా వీరి సేవలను వినియోగించుకుని దేశంలోని వివిధ బ్యాంకుల్లో బయటపడుతున్న కుంభకోణాలను సీబీఐ సమర్థవంతంగా దర్యాప్తు చేపడుతుంది. తొలుత 25 మంది బ్యాంకు అధికారుల ను దర్యాప్తు ఇన్‌స్పెక్టర్లుగా తీసుకుందుకు సీబీఐ నిర్ణ యించినట్టు తెలిసింది. అయితే విజిలెన్స్ విభాగం అను మతులు లభించాకే వీరి ఎంపిక ప్రక్రియ పూర్తవుతుంది.

బంగారం కోసం వృద్ధురాలి హత్య



సంఘటన వివరాలు సేకరిస్తున్న జేసీపీ, డీసీపీ

(మొదటి పేజీ తరువాయి)

బరితెగించారు. చేతులు వెనక్కు లాగి కట్టేశారు. లుంగీతో ఊపిరి ఆడకుండా చేసి అతికిరాతకంగా హతమార్చారు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దుండగులు దోచుకెళ్లారు. మంగళవారం ఉదయం 7.30 గంటల సమయంలో ఈ ఘటన వెలుగుచూసింది. రత్నభారతి ఇంటివద్ద జేసీపీ దాడి నాగేంద్రకుమార్, డీసీపీ షెమేషీ బాజ్‌పయి. ఏసీపీ నరసింహమూర్తి, సీఐలు ఇమ్మాన్యుల్ రాజు, కృష్ణారావు, దుర్గాప్రసాద్, ఎంవీపీ జోన్ ఎస్ఐ గోవిందరావు విచారణ నిర్వహించారు. మృతుడి బంధువులు, స్థానికులను అడిగి సమాచారం సేకరించారు. క్లూస్‌టీమ్ బృందం వేలిముద్రలు సేకరించింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

శ్రీదేవిది హత్యే?

(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటుతో చనిపోయారని ప్రకటించారని.. ఈ నేపథ్యంలో ఆమెతో బలవంతంగా మద్యం సేవించారా అనేది తేలాలన్నారు. శ్రీదేవిని హత్య చేశారనే అనుమానం తనకు కలుగుతోందంటూ పెను సంచలనానికి తెర తీసారు. ఈ మొత్తం వ్యవహారంలో సీసీ టీవీ పుటేజ ఏమైందని ఆయన ప్రశ్నించారు. గుండెపోటుతో చనిపోయారని ప్రకటించడం ముందస్తు వ్యూహంలో భాగంగానే జరిగిందని భావిస్తున్నానన్నారు. అంతేకాదు సినీతారలకు దావూద్‌కు సంబంధాలున్నాయనీ.. ఈవైపుగా దృష్టి కేంద్రీకరించాలంటూ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అలాగే మీడియాలో వస్తున్న విషయాలు వాస్తవాలు స్థిరంగా ఉండవన్నారు. అసలు ఏం జరిగిందనేది పబ్లిక్ ప్రాసిక్యూషన్ ప్రకటించే దాకా వేచి వుండాలని సుబ్రమణ్యస్వామి పేర్కొన్నారు.

మూడు రోజులయినప్పటికీ..

ప్రముఖ నటి శ్రీదేవి కన్నుమూసి మూడు రోజులు అయినప్పటికీ ఆమె భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడంతో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. తాజాగా ఆమె భౌతికకాయాన్ని ముంబయికి తరలించడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈరోజు లేదా రేపు శ్రీదేవి మృతదేహం ముంబైకు తరలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

శ్రీదేవి మృతదేహాన్ని భారత్‌కు అప్పగించేందుకు మరికొన్ని అనుమతులు అవసరమని యూఏఈలో భారత రాయబారి అయిన నవదీప్ సూరి వెల్లడించారు. దుబాయ్ ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం వేచిచూస్తున్నామని ఆయన తెలిపారు. 'ఇలాంటి కేసుల్లో గత అనుభవాలను పరిశీలిస్తే.. ప్రక్రియ పూర్తి కావడానిక కొంత సమయం పట్టే అవకాశం ఉంది' అని ఆయన పేర్కొన్నారు. మృతదేహానికి ఎంబాల్మింగ్ ప్రక్రియ మంగళవారం నిర్వహించే అవకాశం ఉన్నట్లు అక్కడి ఖలీజ్ టైమ్స్ పేర్కొంది. అన్ని ప్రక్రియలు ముగిసిపోయిన అనంతరం ఆమె భౌతికకాయాన్ని ఛార్టర్డ్ విమానంలో ముంబయికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

'శ్రీదేవి అకాల మరణంపై మీడియా చూపించే ఆసక్తిని అర్థం చేసుకోగలం. అయితే ఊహాజనిత వార్తలు ఏ మాత్రం ఉపయోగపడవు' అని సూరి అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఈ కేసులో శ్రీదేవి భర్త బోనీ కపూర్‌ను విచారించినట్లు వచ్చిన వార్తలను దుబాయ్ పోలీసులు ఖండించారు. ఆయన వాంగ్మూలం మాత్రమే తీసుకున్నామని.. సోమవారం ఎలాంటి విచారణ చేపట్టలేదని స్పష్టం చేశారు. శ్రీదేవి దుబాయ్‌లో శనివారం తాను బస చేసిన హోటల్ గదిలో బాత్‌టబ్‌లో పడి చనిపోయిన విషయం తెలిసిందే.

బోనీకపూర్ విచారణ తర్వాత..

బోనీకపూర్‌ను విచారించిన తరువాత దీనిపై ఒక స్పష్టత రానున్నట్లు సమాచారం. ఇక శ్రీదేవి మరణంపై బోనీకపూర్ కుటుంబం నుంచి ఖలీజా టైమ్స్‌కు సంజయ్ కపూర్ ఇచ్చిన ఇంటర్వ్యూ మినహా దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు. కుటుంబ సభ్యులు కనీసం ఆమె అంత్యక్రియలకు సంబంధించిన ప్రకటన కూడా ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఆమె భౌతికకాయం ఇప్పట్లో భారత్‌కు వచ్చే అవకాశం లేదా? వస్తే ఎప్పుడొస్తుం దన్న ఆందోళన ఆమె అభిమానుల్లో నెలకొంది. మరోవైపు ఆమె భౌతిక కాయాన్ని ఇండియాకు తరలించేందుకు దుబాయ్ వెళ్లిన రిలయన్స్ విమానం అక్కడే ఉంది.

ఆమె గుండెపోటుతో మరణించలేదని, ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు ఫోరెన్సిక్ నిపుణులు ఇచ్చిన రిపోర్ట్‌పై దుబాయ్ పోలీసులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో కేసును పోలీసులు పునర్విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రి 11 గంటలకు శ్రీదేవి గుండెపోటుతో చనిపోయిందని కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు. కానీ ఫోరెన్సిక్ నివేదిక మాత్రం ఆమె బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు మునిగి చనిపోయిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఆమె రక్తంలో మద్యం ఆనవాళ్లు కూడా కన్పించాయని పేర్కొన్నారు. దాంతో ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క శ్రీదేవి మృతిపై ఆమె భర్త బోనీ కపూర్‌ను దుబాయ్ పోలీసులు మూడు గంటల పాటు విచారించారని వార్తలు వెలువడ్డాయి. అసలు తాము బోనీని విచారించలేదని స్పష్టం చేశారు. శ్రీదేవి ఎలా చనిపోయారు అన్న విషయమై ఆయన వాంగ్మూలాన్ని ఆదివారం ఉదయం తీసుకున్నామని తెలిపారు. సోమవారం బోనీకపూర్‌ను ఎలాంటి విచారణ చేయలేదని.. దీనిపై మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. బోనీని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తోంది. శ్రీదేవి, బోనీకపూర్ కాల్‌డేటాను క్షుణ్ణంగా పోలీసులు పరిశీలిస్తున్నారు. శ్రీదేవి ఫోన్ నుంచి ఒకరికి ఎక్కువగా కాల్స్ వెళ్లినట్లు గుర్తించారు. పెళ్లి ఈ నెల 20న జరిగితే శ్రీదేవి 24వరకు దుబాయ్‌లోనే ఎందుకున్నారు. ముంబై తిరాగొచ్చిన బోనీ మళ్లీ అక్కడికి ఎందుకు వెళ్లారు. టబ్‌లో పడ్డ ఆమెను ఎవరు చూశారు. ఆ సమయంలో బోనీ ఎక్కడున్నారనే ? అన్ని కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.

కడసారి చూపు కోసం..

ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆమె కడసారి చూపు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. శ్రీదేవి భౌతికకాయం ఇంకా మార్చురీలోనే ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీదేవి అనుమానాస్పద మృతి కేసు దుబాయ్ పోలీసుల నుంచి దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు బదిలీ కావడంతో శ్రీదేవి పార్థివదేహం అప్పగింతకు మరింత సమయం పట్టేలా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆమె భౌతిక కాయం అప్పగింతపై సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే దుబాయ్ ప్రాసిక్యూషన్ అంగీకారంతో శ్రీదేవి మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నారు. ఈ సాయంత్రానికి ముంబైకి శ్రీదేవి భౌతిక గాయం చేరుకోనుంది.

బాత్‌టబ్‌లో పడితే.. మరణిస్తారా?

ప్రముఖ నటి శ్రీదేవి మృతి కేసు పలు మలుపులు తిరుగుతోంది. ఆమె ప్రమాదవశాత్తు బాత్‌టబ్‌లో పడి చనిపోయినట్టు ఫోరెన్సిక్ నివేదికలు ధ్రువీకరించాయి. అప్పటికీ వరకు ఉత్సాహంగా ఆడిపాడుతూ.. కనిపించిన శ్రీదేవి ఉన్నఫలాన బాత్‌టబ్‌లో పడి చనిపోవడమేమిటి? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బాత్‌టబ్ మరణాలు అనేవి భారతీయులకు కొత్త కావొచ్చు. కానీ విదేశాల్లో ఇలాంటి విషాదాలు సాధారణమే. ముఖ్యంగా జపాన్, అమెరికాలో బాత్‌టబ్ మరణాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయి.


జపాన్‌లో బాత్‌టబ్ సంబంధిత మరణాలు జాతీయ విషాదంగా మారాయి. ఏడాదికి 19వేల మరణాలు ఇలా సంభవిస్తున్నట్లు 2017 మార్చిలో జర్నల ఆఫ్ జనరల్ అండ్ ఫ్యామిలీ మెడిసిన్ పత్రికలో ఓ అధ్యయనం వెల్లడించింది. గడిచిన పదేళ్లలో ఈ తరహా మరణాలు 70శాతం వరకు పెరిగాయని, ఈ మరణాల్లో ప్రతి పదింటిలో తొమ్మిదిమంది 65 ఏళ్లకుపైగా వృద్ధులే ఉంటున్నారని జపాన్ వినియోగదారుల వ్యవహారాల ఏజెన్సీ 2016లో పేర్కొంది. జపనీయులు 41 సెల్సియస్‌కుపైగా వేడినీళ్లతో స్నానం చేయడం, బాత్‌టబ్‌ల లోతు ఎక్కువగా ఉండటం వల్ల ఇందుకు కారణం. 2006లో అమెరికా ఫెడరల్ మోర్టాలిటీ డాటా ప్రకారం బాత్‌టబ్, హాట్‌టబ్, స్పా వంటి వల్ల రోజుకొకరు మృతిచెందుతున్నారు. మృతుల్లో అత్యధికులు డ్రగ్స్, మద్యం మత్తులో చనిపోతున్నారని తెలిపింది. 2015లో ఇళ్లలో ఉండే బాత్‌రూమ్‌లు ప్రమాదకరంగా మారాయని అట్లాంటాలోని సెంటర్ ఫర్ డీసిసెస్ కంట్రోల్ పేర్కొంది. 15 ఏళ్లకుపైగా ఉన్న రెండు లక్షలమంది ప్రతి ఏడాది బాత్‌రూమ్ గాయాలకు గురవుతున్నారని, అందులో 14శాతం మంది ఆస్పత్రి పాలవుతున్నారని తెలిపింది.

ఇక, భారత్‌కు వస్తే బాత్‌రూమ్ ప్రమాదాల గురించి పెద్దగా అధ్యయనాలు జరిగింది లేదు. దేశంలో చనిపోయినట్టు దాఖలాలు లేవు.

పలువురు ప్రముఖులు ఇలా..



బాబీ క్రిష్టా బ్రౌన్ | జిమ్ మోరిసన్ | విట్నీ హ్యూస్టన్



హాలీవుడ్ నటుడు జిమ్ మోరిసన్ (28) బాత్‌టబ్‌లో పడి ప్రాణాలు కోల్పోయాడు. 1971లో పారిస్‌లో అతను బాత్‌టబ్‌లో విగతజీవిగా కనిపించాడు. అతని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదు కానీ.. డ్రగ్స్ అధికంగా సేవించడం వల్ల చనిపోయినట్టు భావించారు. అమెరికా పాప్ గాయని విట్నీ హ్యూస్టన్ కూడా 2012లో తన హోటల్ గదిలో బాత్‌టబ్‌లో విగతజీవిగా కనిపించింది. అధిక డ్రగ్స్ వల్ల ఆమె మరణించినట్టు తెలుస్తోంది. ప్రముఖ గాయకులు బాబీ బ్రౌన్, విట్నీ హ్యూస్టన్ దంపతుల కుమార్తె బాబీ క్రిష్టా బ్రౌన్ కూడా 2015లో అపస్మారక స్థితిలో బాత్‌టబ్‌లో పడిపోయి ప్రాణాలు విడిచింది. మద్యం, మెడిసిన్స్ వల్ల ఆమె చనిపోయినట్టు తెలుస్తోంది. నటుడు, గాయకుడు జ్యూడీ గార్లాండ్ కూడా 1969లో బాత్‌టబ్‌లో ప్రాణాలు విడిచాడు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
బుధవారం 28-2-2018

రంగస్థలం విడుదల వాయిదా ?

ఎంత పెద్ద డైరెక్టర్.. ఎంత పెద్ద హీరో జత కలిసినా.. బడ్జెట్ ఎంతైనా.. షూటింగ్ డేస్ వంద లోపే ఉంటున్నాయి. కానీ రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న 'రంగస్థలం' మాత్రం షూటింగ్ మొదలై దాదాపు ఏడాది అవుతున్నా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాలేదు. నిజానికి సినిమా మొదలయ్యే ముందు దీన్ని గత ఏడాది దసరాకు రిలీజ్ చేయాలని అనుకున్నారు. ఐతే అప్పటికి హడావుడి అవుతుందని సంక్రాంతికి వాయిదా వేశారు. 'రంగస్థలం' టైటిల్ ప్రకటించినపుడే సంక్రాంతి రిలీజ్ అని పోస్టర్ మీద పడిపోయింది. ఆ సమయానికి సినిమాను రెడీ చేసే అవకాశమున్నప్పటికీ.. 'అజ్ఞాతవాసి' సంక్రాంతికి షెడ్యూల్ కావడంతో తమ సినిమాను వాయిదా వేసుకుంది 'రంగస్థలం' టీం. సమ్మర్లో సాధ్యమైనంత త్వరగా సినిమాను రిలీజ్ చేయాలనే ఉద్దేశంతో మార్చి నెలాఖరుకు డేట్ ఫిక్స్ చేసుకున్నారు. కానీ ఇప్పుడు అనుకున్న ప్రకారం మార్చి 29న 'రంగస్థలం' వస్తుందా రాదా అన్న సందేహాలు మొదలయ్యాయి.

పేద విద్యార్థులకు 'స్వాతి' చేయూత



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చదువులో మంచి ప్రావీణ్యత వుండి, ఆర్థిక ఇబ్బందులు వల్ల చదవలేక పోతున్న పేద విద్యార్థిని కి ఆర్థికసహాయం అందించిన, స్వాతి ప్రమోటర్స్ ఎం.డి రమేష్ రెడ్డి.స్థానిక సీతమ్మధార ఎచ్.బి.కాలనీకి చెందిన ఎస్.అభిశ్నేహ నారాయణ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది, తండ్రి రమేష్ వెల్డింగ్ పనిచేస్తూన్నాడు, అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ కూతురికి పరీక్ష ఫీజు కట్టలేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న, స్వాతీ ప్రోమోటర్స్ ఎం.డి రమేష్ రెడ్డి విద్యార్థి పరీక్ష పీజు కు సంభందించి ఆర్థిక సాయం అందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి అభిస్నేహ తన పేదరికాన్ని జయించి ఉన్నత విద్య ను అభ్యసించాలని ఆకాక్షించారు.

ఫోటోలు ఒకే.. మరి సినిమాల మాటేంటి ?



పెళ్లి చేసుకోవడం.. పిల్లలను కనడం గ్లామర్ షోకు ఏ మాత్రం అడ్డం కాదని ఇప్పటికే ప్రూవ్ చేసింది హీరోయిన్ కరీనా కపూర్. హీరో సైఫ్ అలీఖాన్ ను పెళ్లి చేసుకుని ఏడాది క్రితం తైమూర్ కు జన్మనిచ్చిన కరీనా తరవాత అతి కొద్దికాలంలో మునుపటి గ్లామర్ లుక్ సంపాదించింది. జిమ్ములో వర్కవుట్లు అవీ బాగా చేయడంతో మమ్మీ అయ్యాక స్లిమ్ గా ఉండగలిగింది. వీలైనప్పుడల్లా హాట్ హాట్ లుక్స్ తో ఫోజులిస్తూ ప్రేక్షకుల్లో తనకున్న క్రేజ్ ను అలాగే కొనసాగేలా చూసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నా కరీనాను ఇలా ఫొటోల్లో చూడటం తప్ప వెండితెరపై చూసి చాలా రోజులైపోయింది. పెళ్లయ్యాక ఆమె వీర్ దే వెడ్డింగ్ సినిమాలో ఫుల్ లెంగ్త్ హీరోయిన్ గా కనిపిస్తుందని అనుకున్నారు. సోనమ్ కపూర్.. రియా కపూర్ జాయింట్ గా ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమా ఎప్పుడు పూర్తవుతుందన్న క్లారిటీ రావడం లేదు. శశాంక్ ఘోష్ డైరెక్షన్ వస్తున్న ఈ మూవీ షూటింగ్ రెండేళ్లగా ఆగుతూ.. సాగుతూ వస్తోంది. దీంతోపాటు బాంబే సమురాయ్ సినిమాలో కూడా కరీనా హీరోయిన్ గా చేస్తోంది. అక్షయ్ ఖన్నా - ఫరాన్ అక్తర్ ఇందులో మెయిన్ లీడ్. ఈ మూవీ కూడా ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కరీనా చివరగా వెండితెరపై ఉడ్తా పంజాబ్ సినిమాలో కనిపించింది. ఏడాదిన్నర క్రితం వచ్చిన ఈ సినిమా కాంట్రవర్షియల్ అయింది. కానీ ఇందులో కరీనాది హీరోయిన్ రోల్ కాదు. ప్రస్తుతం కరీనా లగాన్ ఫేం డైరెక్టర్ అశుతోష్ గోవారికర్ డైరెక్షన్ లో ఓ సినిమా చేయబోతోందని బాలీవుడ్ టాక్. మరాఠీ మూవీ అపలా మనస్ ను కరీనాతో హిందీలో రీమేక్ చేయాలని అశుతోష్ ఆలోచిస్తున్నాడు.



బాలయ్యతో 'అ' దర్శకుడు



టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్లు ఎప్పుడు ఎలా సెట్ అవుతాయో ముందే చెప్పలేం. చాలా అరుదుగా జరిగినా ఎంతో ప్రత్యేకతను సంతరించుకుని ప్రేక్షకుల దృష్టిలో ప్రత్యేకంగా నిలిచిపోతాయి. ఈ కాంబో సెట్ అవుతుందా అని ఆశ్చర్యం కలిగించేలా దాని సంబంధించిన వార్తలు వచ్చినప్పుడు అనిపిస్తుంది. ఇటీవలే అ! లాంటి నెక్స్ట్ జెనరేషన్ మూవీతో ప్రశంశలు అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మను చూస్తుంటే త్వరలో ఒక సర్ప్రైజ్ షాక్ ఇచ్చేలా ఉన్నాడు. అదే నందమూరి బాలకృష్ణతో సినిమా చేయాలనుకోవడం. ఇటీవలే ఒక వెబ్ ఇంటర్వ్యూ లో ఈ సంగతి వెల్లడించిన ప్రశాంత్ వర్మ బాలయ్య ను ఎలా చూపిస్తే ప్రేక్షకులు మెచ్చుతారో సరిగ్గా అలాంటి కథే తన వద్ద ఉందని చెప్పాడు. అ! తరహాలో అందులో ఎటువంటి ప్రయోగాలు చేయడట. ఆయన బాడీ లాంగ్వేజ్ కి సూట్ అయ్యేలా అన్ని మాస్ అంశాలను మిక్స్ చేస్తూ మంచి ఎంటర్ టైనర్ ఇస్తాను అంటున్నాడు.

ఇది కనక నిజమైతే అంత కన్నా కావలసింది ఏముంది. బాలకృష్ణ తన కెరీర్లో ఇలాంటి ప్రయోగాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. మాస్ హీరోగా బలంగా సెటిల్ అవుతున్న టైంలో హాస్య బ్రహ్మ జంధ్యాల గారితో 'సీతారామ కళ్యాణం' చేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. మాస్ సినిమాలు రాజ్యమేలుతున్న టైంలో సింగీతం శ్రీనివాసరావు గారితో 'ఆదిత్య 369 భైరవ ద్వీపం' చేసి తన కెరీర్ లో మర్చిపోలేని జ్ఞాపకాలను మిగుల్చుకున్నాడు. కె. విశ్వనాధ్ గారితో చేసిన 'జననీ జన్మభూమి' కూడా ఇదే క్యాటగిరీలోకి వస్తుంది. ఇవన్ని మంచి ఫలితాలు ఇచ్చినవి.గత ఏడాది పూరి జగన్నాధ్ కాంబో కూడా ఎవరు ఊహించనిది. ఫలితం తేడా కొట్టింది కాని లేదంటే తేడా సింగ్ హిట్టు కొట్టేవాడే.

ఇప్పుడు ప్రశాంత్ వర్మతో కనక బాలయ్య చేస్తే మటుకు ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాలా. తన దగ్గర 30 కథలున్నాయని గతంలోనే చెప్పిన ప్రశాంత్ వర్మ చిరంజీవి - నాగ్ - మహేష్ బాబు ఇలా ఎవరి ఇమేజ్ కు తగ్గట్టు వాళ్ళ కోసం కథలను సిద్ధంగా ఉంచుకున్నాడట. అయితే ఇక హీరోలదే ఆలస్యం. వాళ్ళ డైరీలు ఖాళీగా లేవు కాని ఒక్క ఛాన్స్ ఇస్తే ఏదో తనలో మరో యాంగిల్ ని పరిచయం చేసేలా ఉన్నాడు ఈ అ! మేకర్.

కంగనాకు అస్వస్థత



బాలీవుడ్ లేడీ సూపర్ స్టార్ శ్రీదేవి విషాదం తాలుకు ప్రభావం నుంచి బయటపడేందుకు సినీ ప్రేమికులకు కొంత సమయం పట్టేలా ఉంది.ఆదివారం తెల్లవారుజామున ఈ వార్త వచ్చినప్పటి నుంచి నివాళుల పర్వం కొనసాగుతూనే ఉంది. తనతో గతంలో పనిచేసిన సీనియర్ స్టార్స్ తో పాటు ఇప్పుడున్న యంగ్ జెనరేషన్ నటీనటులకు స్పూర్తిగా నిలిచిన శ్రీదేవి జ్ఞాపకాల నుంచి బయటికి రావడం ఎవరి వల్లా కావడం లేదు. కాని క్వీన్ కంగనా రౌనత్ మాత్రం దీనిని చాలా పర్సనల్ గా తీసుకుంది. గతంలో పలు ఇంటర్వ్యూలలో శ్రీదేవి నటన - డాన్స్ చూసే తాను మెలకువలు నేర్చుకున్నానని చెప్పిన కంగనా ఇప్పుడు తన ఆరాధ్యురాలు లేరు అనే వార్తను డైజెస్ట్ చేసుకోలేక తీవ్ర దుఃఖంతో జ్వరం తెచ్చుకుని అనారోగ్యం పాలైనట్టు వార్త. గౌతమీపుత్ర శాతకర్ణి ఫేం క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న మణికర్ణికలో కంగనా రౌనత్ టైటిల్ రోల్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ షూటింగ్ లో బిజీగా ఉన్న కంగనా శ్రీదేవి గురించి వార్త వినగానే హతాశురాలై కన్నీరు మున్నీరుగా విలపించి పేకప్ చెప్పి ఇంటికి వెళ్ళిపోయిందట.





Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

రావికమతం, న్యూస్‌లీడర్: మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు సామర్థ్యం గుర్తింపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. మండలంలోని తొమ్మిది హైస్కూళ్లతో పాటు గర్నికం, కేజీబీవీ, మరుపాక ఏపి మోడల్ స్కూల్‌లో ఈ ఏడాది 942 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో పాల్గొన్నారు. ఇప్పటికే వీరందరికీ నిర్దేశించిన కోర్సులను పూర్తి చేశారు. ఈ దఫా శతశాతం విద్యార్థతతో పాటు 10 జీపీఏ అత్యధికంగా సాధించాలన్న లక్ష్యంతో ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మోడల్ ప్రశ్నపత్రాలకు విద్యార్థులచే జవాబులు రాయిస్తున్నారు.

కనుల పండువగా శ్రీనివాసుడి కళ్యాణం


వద్దాదిలో శ్రీనివాసుడి తిరువీది ఉత్సవం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని వద్దాది శ్రీ వెంకటేశ్వర స్వామి 145వ వార్షిక కళ్యాణమహోత్సవం సోమవారం రాత్రి కనుల పండువగా జరిగింది. రాత్రి 7 గంటల నుండి అర్ధరాత్రి 11 గంటల వరకూ పట్టణంలో తిరువీది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రధాన వీదుల మీదుగా అమ్మవార్లను, దాతలు సమకూర్చిన నూతన రథంలో శ్రీవారిని ఊరేగించారు. అమ్మవారికి పెళ్లి సారెను స్థానిక భక్తులు సమకూర్చారు. అనంతరం గిరిజాంబగిరిపై మండపంలో శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరుడికి కళ్యాణమహోత్సవాన్ని శాస్త్రోక్తంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు, పావనీదేవి దంపతులచే అర్చకులు ఈ వేడుకను నిర్వహించారు. శ్రీవారి కళ్యాణాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అర్ధరాత్రి నుండి మంగళవారం తెల్లవారు 3గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. గోవింద నామ స్మరణతో గిరిజాంబగిరి మారుమ్రోగింది. 2 వరోజు మంగళవారం స్వామి వారికి హోమాధికములు, వేదపఠనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవారి దర్శనానికి 2వరోజు కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అర్హులైన విలేకరులందరికీ ఇళ్లు: ఎమ్మెల్యే రాజు


లోపూడిలో ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంఖుస్థాపన

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: నియోజకవర్గంలో అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. మండలంలోని లోపూడిలోని ప్రభుత్వ స్థలం 93బై2 సర్వే నెంబరులో గతంలో (ఐదేళ్ల క్రితం) ఇళ్ల పట్టాలు పొంది ఉన్న స్థానిక ప్రింట్ మీడియా విలేకరులకు ఇళ్ల నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా మండలాల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు నిర్మిస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు.తహశీల్దార్ కేవివి శివ, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, వైస్ ఎంపీపీ దాడిసూర్యనాగేశ్వరరావు, గేదెల సత్యనారాయణ,వియ్యపు అప్పారావు, రావికమతం ఎంపీపీ దంగేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

1న భోగలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
స్థానిక గవరపాలెంలోని కోటవీధిలో ఉన్న అగ్గిమర్రిచెట్టు వద్ద ఉన్న శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీ భోగలిం గేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం మార్చి ఒకటవ తేదీన నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్ మళ్ల సత్యనా రాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు పేరూరి చిన్నిస్వామి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులచే స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నామన్నారు. అలాగే స్థాలిపాక మహోత్సవం, ఆ రోజు ఉదయం ఏడు గంటలకు స్వామివారి రథోత్సవం, ఊరేగింపు పురవీధుల గుండా జరుగుతుందన్నారు. అలాగే స్థాలిపాక మహోత్సవం, రెండో తేదీన సదస్యం, మూడవ తేదీన పుష్పాంజలి కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. భక్తులు ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

జీసీసీ ఉద్యోగి మృతి

పాడేరు, న్యూస్‌లీడర్:
పాడేరు జి.సి.సి. సూపర్ బజార్ ఇన్‌చార్జి కె.లింగన్న దొర అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందారు. ఇరదాపల్లి గ్రామానికి చెందిన లింగందొర సేల్స్‌మెన్‌గా పాడేరు డివిజన్ పరిధిలోని జి.మాడుగుల, పెదబయలు మండలాల్లో మారుమూల ప్రాంతాల్లో విశిష్ట సేవలను అందించారు. వివాదరహితునిగా పేరున్న లింగన్న దొర మృతిపట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. లింగన్న దొర మృతదేహాన్ని స్వగ్రామమైన ఇరదాపల్లికి తరలించారు. ఇరదాపల్లిలో బంధువులు కుటుంబీకుల రోదనతో విషాద చాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం లింగన్న దొర స్థానిక రామాలయం వీధిలో నివాసం ఏర్పాటుచేసుకుని ఉంటున్నారు. పాడేరునుండి భారీగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానికులు లింగన్నదొర అంత్యక్రియలకు హాజరయ్యారు. లింగన్న దొర మృతికి పలువురు పట్టణ ప్రముఖులు, పరిచయస్తులు సంతాపం వ్యక్తంచేసారు.

వంతెన నిర్మాణంతో తీరిన కష్టాలు


వంతెన నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని ఎల్.గవరవరం, కొండుపాలెం, ఓంద్రువీధి, ఎల్.కె. గదబవీధి, ఎల్.కృష్ణాపురం, కొండవీధి, కాముకూటం గిరిజన గ్రామాల గిరిజనులకు చాలా సంవత్సరాలుగా పెద్దేరు నదిపై వంతెన ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షాకాలంలో నది ఉధృతంగా ప్రవహించడం వలన రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పండిన పంటను బయట ప్రాంతాలకు తీసుకెళ్లే గిరిజనులు, అనారోగ్యం పాలైన గిరిజనులు వైద్యసదుపాయం అందక తీవ్ర ఇబ్బందులు పడేవారు. గిరిజనుల పరిస్థితి గమనించి ప్రభుత్వం ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన్ పథకం ద్వారా మూడు కోట్ల 83లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. దీంతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గిరిజనులకు వర్షాకాలంలో రవాణా సౌకర్యం ఏర్పడడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గిరిజనులు కష్టాలు తీరుతాయి



ఈ వంతెన పూర్తయితే గిరిజనుల కష్టాలు తీరుతాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది.

కొసిరెడ్డి కృష్ణమూర్తి, జమ్మాదేవిపేట.

ఘనంగా పోలిపల్లెమ్మ తీర్థం



మాడుగుల, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం మాడుగుల నవరవీధిలో వెలసిన శ్రీపోలిపల్లెమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని మాడుగులకు చెందిన భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అమ్మవారిని మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు, మోదకొండమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు, ఉప సర్పంచ్ వేమవరపు వెంకటరమణ, డిగ్రీ కళాశాల ఛైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు, పెదబాబు దర్శించుకొని అమ్మవారికి పూజలు చేశారు. వీరందరికి ఆలయ పూజారి సున్నవాసు ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు అందించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబిల్లి రమణాజీ, నల్లబిల్లి నాగరాజు, కర్రి మంగరాజు, శీలా మంతుల వాసు, పెదపల్లి రవి, వెంకటరావు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గొయ్యి

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల, కేజేపురం వెళ్లేదారిలో పెద్దచేరీ వద్ద సోమవారం రాత్రి కల్వర్టు కూలిపోయి పెద్ద గొయ్యి ఏర్పడడంతో దారిన నడిచే రైతులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వాహనదారులు మంగళవారం ఉదయం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం సాయంత్రం బరువైన వాహనం వెళ్లడంతో ఈ కల్వర్టు కూలిపోయిందని ఆ ప్రాంతానికి చెందిన రైతు యల్లపు దేముళ్లు విలేకరులకు తెలిపారు. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బి జేఈ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే గొయ్యిని పరిశీలించి మరమ్మతులు చేయిస్తానని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరమ్మతులు చేయిస్తామని ఆర్‌అండ్‌బి జేఈ ప్రసాద్ తెలిపారు.



ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం


పైడిమాంబ ఆలయాన్ని సందర్శించిన పరుచూరి భాస్కరరావు

అనకాపల్లిరూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో సుదర్శనగిరి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై కల్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా పరుచూరి భాస్కరరావు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పరుచూరి భాస్కరరావు పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం దిబ్బపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న పైడిమాంబ ఆలయాన్ని సందర్శించి తన వంతు సహాయ సహకారాలందిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి గణేష్, పెద్దాడ రామశంకర్, పీలా అప్పారావు, సర్పంచ్ పీలా శంకర్రావు, ఒమ్మి రాముయాదవ్, బుద్ధ మహేష్, నారపిన్ని అప్పారావు పాల్గొన్నారు.

ఈ-పాస్ పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయాలి


అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ఇనాం ఎబోలిషన్ యాక్టు ప్రకారం ఇచ్చిన భూములను 22ఎ లో చేర్చడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంకు, రైతులకు ఇబ్బందులకు గురిచేయడం అద్దం పడుతుందని రైతు సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వీవీ రమణ రైతు సంఘంలో ఏర్పాటైన సమావేశంలో సంఘ కార్యదర్శి భీశెట్టి కృష్ణఅప్పారావు ఆధ్వర్యంలో పలు తీర్మనాలు చేశారు. సహకార వాణిజ్య బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు రెవెన్యూ సఖిరి మరియు బ్యాంకులకు భూమివివరాలు అనుసంధానం చేయాలని, రికార్డు స్వచ్ఛీకరణ నిమిత్తం డీఎంఎస్ పురంకు చెందిన భూముల వివరాలు సరిచేయాలని, 22ఎలో ఉంచిన జిరాయితీ భూములను టెన్1 దాఖలాల ప్రకారం మినహాయించి జిరాయితీగా ఆన్‌లైన్‌చేసి మా భూమి పోర్టల్‌లో నమోదు చేయాలని, ప్రభుత్వం అవసరం నిమిత్తం భూ అధిగ్రహణలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, సుమారు 400 ఎకరాల భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాల్సి ఉందని, రైతులకు తక్షణమే ఈ-పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని జిల్లా రెవెన్యూ అధికారులకూడా కాపీలను పంపించడం జరుగుతుందని కృష్ణ అప్పారావు తెలిపారు. ఈ సమావేశంలో పిల్లా దుర్గానందం, టొడ్డి వెంకటరెడ్డి, పీపీ జగన్నాథరావు, కర్రి శ్రీరాములు, ఎస్.శ్రీనివాసరావు, కె.వెంకటరావు, ఏఎల్ శేషగిరిరావు, విల్లూరి వెంకట రావు, బి.కృష్ణంరాజు, వీవీజే మోహన రావు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి కార్మికుడు మృతి

చోడవరం, న్యూస్‌లీడర్: గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు రైకర్ల వెంకటస్వామి (52) పురుగుల మందు సేవించి సోమవారం అర్ధరాత్రి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే సోమవారం ఉదయం గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి విధులకు వెళ్లివచ్చి ఇంటి వద్ద ఉన్నారు. సాయంత్రం సమయంలో భార్య, కుమారుడు పొలంలోకి వెళ్లడంతో కడుపునొప్పి తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. రాత్రి ఏడుగంటల సమయంలో పొలం నుంచి తిరిగి వచ్చిన భార్య ముత్యాలమ్మ, కుమారుడు గమనించి వెంకటరావును హుటాహుటిని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడికి భార్య ముత్యాలమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ. 125కోట్లతో ప్రతీ ఇంటికి కొళాయిలు

ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు



చోడవరం, న్యూస్‌లీడర్:
నియోజకవర్గంలోని 109 గ్రామాలలో ప్రతీ ఇంటికి కొళాయి కనెక్షన్లు అందించేందుకు 125కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఇంటికి కొళాయి కనెక్షన్లు అందించేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని అయితే గ్రామాలువారీగా ఎన్ని నివాస గృహాలున్నాయి, ఎన్ని కనెక్షన్లు అవసరమో అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు. రెండు కోట్లతో ప్రతీ ఇంటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా రెండు చెత్తబుట్టలను అందించనున్నామని అన్నారు. వీటిని సేకరించేందుకు రిక్షాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో దాదాపు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేశామని, పది గ్రామాలలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. వచ్చే నెల 16న బుచ్చెయ్యపేట మండలం కొండెంపూడి గ్రామంలో నిర్మించ తలపెట్టిన కృషి విజ్ఞాన కేంద్రాన్ని, దేశ వ్యాప్తంగా ఒకేమారు 27 కేంద్రాలను ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని మార్చి నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రావికమతం మండలంలో, తట్టబంద ఏరియాలో శంకుస్థాపనలు చేస్తారన్నారు. వెంకన్నపాలెంలో పీహెచ్‌సీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

బస్సు లారీ ఢీ: కానిస్టేబుళ్లకు గాయాలు

నక్కపల్లి, న్యూస్‌లీడర్:
మండలంలోని వేంపాడు టోల్‌గేట్ వద్ద ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకున్న ప్రమాదంలో ఇద్దరు ఏఆర్ కానిస్టేబుళ్లకు తీవ్రగాయాలయ్యాయి. సీఎం బందోబస్తుకు వచ్చి తిరిగి మధురవాడ నుంచి నెల్లూరు బస్సులో వెళ్తుండగా టోల్‌గేట్ వద్ద ఆగి ఉన్న పోలీసు బస్సును వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడం వలన ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ పెదిరెడ్డి రవి (50), వి.పెంచలయ్య (48)లకు తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నక్కపల్లి ఎస్ఐ పి.సింహాచలం తెలిపారు.

హౌసింగ్ గ్రౌండ్‌మేళా

రోలుగుంట, న్యూస్‌లీడర్: జెడ్పీటీసీ జి.లక్ష్మి ఆధ్వర్యంలో రోలుగుంట, శరభవరంలో హౌసింగ్ గ్రౌండ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎస్ఇ కె.దామోదర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి మార్చి 12 వరకు మహా శంకుస్థాపన పక్షోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రోలుగుంట గ్రామం, శరభవరంలోను కొన్ని ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. మండల మొత్తం 426 ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలోను, పిఎంఎవై పథకంలో 185 గృహాలు మంజూరయ్యాయన్నారు. ఇవన్నీ ప్రతీ పంచాయతీలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సుర్ల కృష్ణ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శనను విజయవంతం చేయండి

మాజీ మంత్రి కొణతాల అభిమానులు పిలుపు


కాగడాను ప్రదర్శిస్తున్న కొణతాల అభిమానులు

మునగపాక, న్యూస్‌లీడర్:
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కల్పించాలని, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యే ప్యాకేజీ ఏర్పాటు చేయాలని, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, విభజన చట్టంలో పొందుపరచిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతు మార్చి 4వ తేదీ ఆదివారం సాయంత్రం నిర్వహించే కొవ్వొతులు, కాగడాల ప్రదర్శనంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అభిమానులు పిలుపు నిచ్చారు. మునగపాకలోగల కొణతాల క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొణతాల అభిమానులు పెంటకోట రమణబాబు, ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు, కాండ్రేగుల చందులు మాట్లాడుతూ విభజన చట్టంలో హామీలన్నీ నెరవేర్చాలని కోరుతూ ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఇటీవల రైలు దీక్ష చేపట్టి ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందేనన్నారు. ఏపీకి గతంలో పనిచేసిన ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కొణతాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే 4న విశాఖపట్నం ఆర్కే బీచ్‌వద్ద సాయంత్రం ఆరుగంటలకు నిర్వహించే కొవ్వొతులు, కాగడాల ప్రదర్శనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జిల్లాలోని అన్ని పార్టీల నాయకులు, మహిళలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్ని ఈ ప్రదర్శన ద్వారా మన వాణిని కేంద్రం ప్రభుత్వానికి తెలిసే విధంగా వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పెంటకోట రాము, దాడి చిన్నారావు, బొడ్డేడ వెంకన్న, ఆదారి రామారావు, మళ్ల గణేష్ పాల్గొన్నారు.

ఉగ్గినపాలెం గ్రామాన్ని కాపాడే బాధ్యత నాది:ఎమ్మెల్యే


ఎమ్మెల్యేకు నమూనాను చూపిస్తున్న దృశ్యం

కశింకోట, న్యూస్‌లీడర్: ఉగ్గినపాలెం గ్రామాన్ని కాపాడే బాధ్యత తనదని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో ఉత్తరాంధ్ర బాబూ జగ్జీవన్‌రామ్ సుజల స్రవంతి పోలవరం కాలువ మధ్యగా వస్తుందని, ఆ ఊరంతా పోలవరం కాలువలో పోకుండా కాపాడాలని, వేరే మార్గంలో సర్వే చేయించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లా డుతూ ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నీటి పారుదలశాఖ మంత్రి దేవినేని ఉమా దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. ఈ గ్రామం పోకుండా వేరే మార్గంలో సర్వే చేసి మార్చి 8లోగా సర్వే రిపోర్టు ఇవ్వాలని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఇంజనీర్ తిరుమలరావుకు ఆదేశించారు. తిరుమలరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖపట్నంలో మూడు లక్షల 15ఎకరాలు, విజయనగరంలో నాలుగు లక్షలు, శ్రీకాకుళంలో 75వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. వర్షాకాలంలో 2,500 టీఎంసీ నీరు సముద్రంలోకి వృథాగా పోతుందని, ఆ నీరు వృథాగా పోకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మించడం వలన రైతుల భూములు సస్యశ్యామలం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలగా రత్నకుమారి, ఆర్ఈసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి మలసాల రమణారావు, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీ, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, వైస్ ఎంపీపీ చిరికి సన్యాసినాయుడు, ఉగ్గిన రమణమూర్తి, పెంటకోట రాము, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, పంచదార్ల సూరిబాబు పాల్గొన్నారు.

మార్చి 3న మండల సమావేశం

నాతవరం, న్యూస్‌లీడర్: మార్చి 3న నాతవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీనికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. పలు అభివృద్ధి పనులను సమీక్ష ఉంటుందన్నారు.

రవాణాపై పెంచుతున్న చలాణాను తగ్గించాలి

కశింకోట, న్యూస్‌లీడర్:
మండల కేంద్రమైన కశింకోటలో విశాఖ మోటార్ మరియు కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో రవాణాపై పెంచుతున్న చలాణాను తగ్గించాలని మంగళవారం తహాశీల్దార్‌కు జ్ఞానవేణికి వినతిపత్రం అందించారు. ముందుగా కశింకోట జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నంబరు 894 ద్వారా ట్రాన్స్‌పోర్టు రంగంలో ఫెనాల్టీలను విపరీతంగా పెంచుతున్నారని, ఇదే తీరును రాష్ట్ర గవర్నమెంట్ సర్కిల్ మెమో 81/ఆర్ 2017లో విడుదలలో చేసినా చలాణాల ఫెనాల్టీలను తగ్గిస్తామని హామీ ఇచ్చారని, కాని అది నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దాకారపు శ్రీను, జాగరపు సత్యం, పి.రమణ, పెద్ది ఈశ్వరరావు, ఓ.శ్రీనివాసరావు, పద్మారావు, ఆటో మోటార్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐగా కిరణ్‌కుమార్



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి ట్రాఫిక్ సీఐగా ఎస్. కిరణ్‌కుమార్ సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఈయన వేకెన్సీ రిజర్వులో ఉన్నారు. సోమవారం విశాఖ రేంజ్ పరిధిలోని పలువురు సీఐలకు డిఐజీ బదిలీలు చేయడంతో కిరణ్‌కుమార్‌ను అనకాపల్లి ట్రాఫిక్‌కు నియమించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న కె. శ్రీనివాసరావును శ్రీకాకుళం స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. గతంలో కిరణ్‌కుమార్ చోడవరం సీఐగా కూడా పనిచేశారు.

మాలలు చైతన్యవంతులు కావాలి

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో మాలలు అందరూ వెనుకబడి ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకుడు పాలిక నిరీక్షణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాలలను చైతన్యవంతులుగా చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నిరీక్షణ్‌కుమార్ అన్నారు.

28న టైలర్స్ దినోత్సవ ర్యాలీ

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ నూకాంబిక అనకాపల్లి టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు రింగు రోడ్డు నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా మండల కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించనున్నామని సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. సన్యాసిరావు, వేలం రామగణేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు విచ్చేస్తారని వీరు తెలిపారు. పట్టణంలో గల టైలర్స్ సోదరీ, సోదరమణులు షాపులు మూసివేసి ఈ కార్యక్రమంలో పాల్గొని కోరారు.

వినాయక మందిరం వార్షికోత్సవ వేడుకలు

మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని అరబుపాలెం గ్రామంలోగల శ్రీ బాలవీరుల వినాయక మందిరం 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమంలో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి వినాయకున్ని దర్శించుకున్నారు. ఈ కార్యరకమంలో కొయిలాడ శేషు, బొడ్డేడ బుజ్జి, పెంటకోట ప్రకాషరావు, కాండ్రేగుల జగ్గారావు పాల్గొన్నారు.